


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 25 మే 2025 | 13 పేజీలు


# మళ్లీ కరోనా కలకలం..



- జాగ్రత్త పడితేనే.. బతికి బట్ట కట్టేది..?
- నిర్లక్ష్యం చేస్తే.. భారీ మూల్యమే..
- సీజనల్ వ్యాధులతోనూ పొంచి ఉన్న ముప్పు..
- సామాజిక బాధ్యత తప్పనిసరి..

సూర్య కాల్వ శ్రీరాంపూర్

నాటి 2020 మార్చి నాటి రోజులను అంత త్వరగా మరిచి పోతామా.. ఆనాడు కరోనా సృష్టించిన విలయ తాండవం అంతా ఇంతా కాదు.. జాగ్రత్త పడకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని నాటి పరిస్థితులను గుర్తు చేసుకుంటే చాలు.. ఇట్టే అర్థమవుతుంది.. ప్రస్తుతం మరోసారి కరోనా వ్యాప్తితో ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేస్తోంది.. దీనికి తోడు వచ్చేది సీజనల్ వ్యాధుల కాలం కావడంతో మరింత జాగ్రత్తగా ఉండాల్సిందే..

(వివరాలు 2లో)

# చిన్నారులను చిదిమేస్తున్న కామాంధులు

- పెరుగుతున్న అఘాయిత్యాలు
- మానవ మృగాల నుండి రక్షణ ఏది..?
- వారంలో 3 ఘటనలు
- పిల్లల సంరక్షణపై తల్లిదండ్రుల ఆందోళన



సూర్య మల్లాపూర్

అభం శుభం తెలియని చిన్నారులపై అఘాయిత్యాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. పాలబుగ్గల పసి మన సులకు పెనుగాయాలు చేస్తున్న సంఘటనలు అధికమవు తున్నాయి. కామంధులు కోరల్లో ఎందరో చిన్నారుల బ్రతుకులు చిదిలమవుతున్నాయి.. ఏమి తెలియని అమా యక బాలికలపై మన చుట్టూనే వున్న మానవ మృగాళ్లు పైశాచికత్వంతో లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఘటనలు చాలనే వున్నాయి. ప్రభుత్వం దిశ, పొక్సో ఎన్ని రక్షణ చట్టాలు తీసుకొచ్చిన మానవ మృగాల నుండి బాలికలను రక్షించలేకపోతుంది.మండలంతో పాటు..మెట్‌పల్లి సర్కిల్‌లో జరిగిన ఘటనలపై నమోదైన కేసులు పెరుగుతున్న లైంగిక నేరాలకు దర్పణం పడుతు న్నాయి .గత వారం రోజుల్లోనే 3 ఘటనలు వెలికిచూడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు.మెట్‌పల్లిలోమి ఓ పాఠశాలలో పాఠాలు నేర్పాల్సిన ఓ ప్రబు ద్దుడు వక్ర బుద్ధితో వికృత చేష్టలకు పాల్పడి బాలిక పై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దింతో బాలిక తీవ్రమైన అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన మరవకముందే మెట్‌పల్లిలోని ఓకాలనీలో నివాసం వుంటున్న 70యేళ్ల వృద్ధుడు ఇంట్లో ఎవరులేని సమయంలో చిన్నారికి ఫోన్ చూయిస్తూ అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు,మల్లాపూర్ మండలంలో ఓ మైనర్ బాలిక పై లైంగికంగా దాడి చేసిన యువకుడిపై పొక్సో కేసులు నమోదయ్యాయి ..ఇలా లోకజ్ఞానం తెలియని పిల్లలపై అఘాయిత్యాలకు పాల్ప డిన 3ఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. ఎటు వైపు నుండి ఏ ఆపద వస్తుందో తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. కామంధుల కోరల్లో బాధితులైన చిన్నారులను ఆస్పత్రిల (మిగతా 2లో)

# ఆయిల్ పామ్ సాగులో నిరంతరం ఆదాయం


- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



సూర్య కరీంనగర్

పామ్ ఆయిల్ సాగుతో రైతులకు నిరంతరం ఆదాయం వస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో లోహియా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగుపై బంగారు రైతు పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడారు.ప్రపంచ దేశాలలో పామ్ ఆయిల్ మంచి డిమాండ్ ఉందన్నారు.కేవలం వరి మాత్రమే కాకుండా ప్రత్యా మ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువగా ఉండే పంటలపై (మిగతా 2లో)

# సత్ఫలితాలిచ్చిన జగిత్యాల ఎస్సీ స్టడీ సర్కిల్....!





- శిక్షణ పొందిన వారు 400
- ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు 60 మంది
- గ్రూప్ 1 మెరిట్ లిస్ట్ లో 7గురు అభ్యర్థులు
- స్టడీ సర్కిల్ మళ్ళీ కొనసాగించాలని నిరుద్యోగుల వేడుకోలు

సూర్య జగిత్యాల ప్రతినిధి

(వివరాలు 8లో)

# మళ్లీ కరోనా కలకలం...

(మొదటి పేజీ తరువాయి)



నాటి 2020 మార్చి నాటి రోజులను అంత త్వరగా మరిచి పోతామా.. ఆనాడు కరోనా సృష్టించిన విలయ తాండవం అంతా ఇంతా కాదు.. జాగ్రత్త పడకపోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని నాటి పరిస్థితులను గుర్తు చేసుకుంటే చాలు.. ఇట్టే అర్థమవుతుంది.. ప్రస్తుతం మరోసారి కరోనా వ్యాప్తితో ప్రజలను ప్రభుత్వం అప్రమత్తం చేస్తోంది.. దీనికి తోడు వచ్చేది సీజనల్ వ్యాధుల కాలం కావడంతో మరింత జాగ్రత్తగా ఉండాల్సిందే..

**- మరోసారి చాపకింద నీరులా..!**

మరోసారి తెలంగాణ రాష్ట్రంలో కరోనా చాప కింద నీరులా విస్తరిస్తుంది. కరోనా పోయిందన్న భావన ప్రజల్లో ఉండడంతో మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించకపోవడం, తదితర కోవిడ్ జాగ్రత్తలను విస్మరించారు. మళ్లీ నెల రోజులుగా పక్క రాష్ట్రాల్లో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. దేశంలోని ఢిల్లీ, కేరళ, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు శుక్రవారం హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో ఓ వైద్యునికి కరోనా పాజిటివ్ గా తేలినట్లు, పక్క రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్ లో పాజిటివ్ కేసు నమోదైనట్లు వైద్యులు నిర్ధారించారు. ఏమీ కాదులే అని అజాగ్రత్తగా ఉంటే మాత్రం మళ్లీ కరోనా వైరస్ విజృంభణ మొదలవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోకుండా.. ముందే జాగ్రత్త పడితేనే మంచిదంటున్నారు.

**- సీజనల్ వ్యాధులతో యమ డేంజర్.**

వర్షాకాలం ప్రారంభం కానుండడంతో కొద్దిరోజులైతే సీజనల్ వ్యాధులకు కరోనా వైరస్ తొందరగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

**- తీవ్ర రూపం దాల్చక ముందే జాగ్రత్త పడాలి.**

కరోనా మహమ్మారి జాతీయ విపత్తుగా మారి మరోసారి కల్లోలం సృష్టించే అవకాశాలు ఉండడంతో జాగ్రత్తలతోనే జీవితాలు సుఖాంతం అవుతాయని వైద్యులు, నిపుణులు పేర్కొంటున్నారు. కరోనా వైరస్ మహమ్మారిని తట్టుకునేలా జాగ్రత్తలతో పాటు రోగ నిరోధకశక్తిని పెంచుకోవడానికి బలమైన పోషకాహారాలు తీసుకోవాల్సిందేనంటున్నారు.

**- గతంలో భారీగా కేసులు.. మరణాలు.**

గతంలో మండలంలో కరోనా మహమ్మారి బారినపడి తట్టుకోలేక మృతి చెందిన వారు దాదాపు వందకు పైగానే ఉంటారు. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే నానుడిని ప్రజలు తూ.చా తప్పకుండా పాటిస్తూ.. కరోనా నిబంధనలతో పాటు శరీరంలో రోగ నిరోధకశక్తిని పెంచుకోవాలి. ముందే తగు జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని ఆలోచించాలి. సరైన పోషకాహారాలు తీసుకోకుండా, జాగ్రత్తలు పాటించకుండా కరోనా బారిన పడి ఆసుపత్రుల్లో చేరి వైద్యం కోసం లక్షలు దారా పోయడం కంటే మన ఆరోగ్యాని మనమే కాపాడుకుంటే పోలే.. అని అందరిలో ఆలోచన కలగాలి. ఎందుకంటే రోగ నిరోధక శక్తి పెరగాలంటే పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది.. రోగనిరోధక శక్తి ఉన్నవారు వైరస్ బారిన పడినప్పటికీ తొందరలో కోలుకుంటారని, అలాగే వైరస్ బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని వైద్యులు పేర్కొంటున్నారు.

**- రోగ నిరోధకశక్తిని పెంచే పోషక పదార్థాలు.**

ప్రజలు తమ రోజువారి ఆహారంలో కార్బో హైడ్రేట్స్ ప్రోటీన్స్ ఇతర పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి. ముఖ్యంగా పాలు, పెరుగు, గుడ్లు, పండ్లు,మాంసము, ఆకుకూరలు, కూరగాయలు, చేపలు, దుంపలు, బాదం కాజు డ్రై ఫ్రూట్ లాంటి ఆహారాన్ని తీసుకునేందుకు జాగ్రత్తలు పడాలి. ఆహారములో సమతుల్యమైన ఆహార పదార్థాలు తీసుకునేందుకు కృషి చేయాలి. దీంతోపాటు రోజు ఒక్కసారైనా వ్యాయామం, యోగ చేయడం ఎంతో ఉపయోగకరం. ఎక్కువగా తాగే నీరు గోరువెచ్చగా, భోజనము వేడివేడిగా ఉండేవిధంగా చూసుకోవాలి. వీటన్నిటికన్నా విటమిన్ సి అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్ తీసుకుంటే చాలా మంచిది. ఈ సమయంలో శాఖాహార మైన, మాంసాహారం అయినా ఏదైనా సమతుల్యంగా తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది అని వైద్యు లు సూచిస్తున్నారు. వైద్యుల సూచనలు సలహ ాలు, ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, ఆరోగ్యంగా ఉందాం.

**- ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల.**

రాష్ట్రంలో మళ్లీ కరోనా వ్యాపించుచుండడంతో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ కొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రార్ధన సమావేశాలు సామా జిక సమావేశాలు పార్టీల ఇతర కార్యక్రమాల వంటివి వాయిదా వేసుకోవాలని సూచించింది. రైల్వే స్టేషన్లు బస్టాండ్ లు, విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా వాడాలి. జ్వరము లేదా చలి దగ్గు అలసట గొంతు నొప్పి రుచి లేదా వాసన కోల్పోవడం తలనొప్పి కండరాలు లేదా శరీరం నొప్పులు ముక్కు కారడము లేదా ముక్కు దిబ్బడ వికారం వాంతులు విరోచనాలు ఉంటే అందుబాటులోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని సూచించింది. ఆరోగ్యశాఖ అన్ని పరీక్ష సౌకర్యాలతో కూడిన 24 గంటలు పని చేసే ల్యాబ్ లలో మాస్కులు పిపి ఈ కిట్లు ట్రిబుల్ లేయర్ మాస్కులను తగిన పరిణామములు ఉంచుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. గాంధీ ఆసుపత్రిలో 30 బెడ్స్ తో కోవిడ్ వార్డు ఏర్పాటు చేశారు. కానీ ఈ వేరియంట్ చాలా వీక్ అని ప్రమాదం పెద్దగా ఉండకపోవచ్చునని వైద్యులు చెబుతున్నారు. కరోనా వ్యాపించకుండా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ప్రకటించింది. ముఖ్యంగా మాస్కు ధరించడం, భౌతిక దూరం పాటించడం కీలకమని ఆరోగ్యశాఖ హెచ్చరించింది. ఏది ఏమైనా ప్రజలు అప్రమత్తంగా ఉండడం మంచిది.

# ఘనంగా ముగిసిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ

సూర్య, కరీంనగర్



ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మూలమని, వారి పాత్ర విశిష్టమైనదని జిల్లా విద్యాధికారి సిహెచ్.వివిఎస్ జనార్ధన రావు అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, కోర్స్ సమన్వయకర్త అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, ఇతర ప్రతినిధులతో కలిసి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గత ఐదు రోజులుగా అట్టహాసంగా కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యా యుల కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం రెండో దశ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉపా ధ్యాయుల పాత్ర విడదీయలేదని, అభివృద్ధికి నాంది అని కొనియాడుతూ ఉపాధ్యాయులు నేటి సమాజంలో వెలువడుతున్న పలు మార్పుల కనుగుణంగా విషయాలను ఎప్పటికప్పుడు విశ్లేషించుకోవాలని మరియు నూతన పద్ధతులను అవలంబిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు.ఉపాధ్యాయులందరూ ఉత్తమమైన వార ని అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని తెలుపుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న పలు అనుభవాలను,విషయాలను వృత్తిలో సక్ర మంగా అమలు పరచడమే కాకుండా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేసి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మొదటి దశకు మరియు రెండో దశకు అన్ని రకాలు గా సౌకర్యాలను కల్పించి ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ చేయడం వలన ఎంతో తృప్తినిస్తుందని మరియు సమాజానికి ఏదో రకమైన సేవ చేయాలన్న తపనతో పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల విద్యాధికారులు, ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు బాలగోని రాములు శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108లో హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. రాములు చెట్టుపై నుండి పడడంతో ప్రస్తుతం జీవనోపాధి గీత కార్మిక వృత్తికి దూరమయ్యాడని, రెక్క ఆడితే డొక్కా ఆడని పరిస్థితి ఉన్నందున ప్రభుత్వం రాములు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చిన్నారులను చిదిమేస్తున్న కామాంధులు

(మొదటి పేజీ తరువాయి)

చుట్టూ తిప్పడం.. నేరస్థులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావడటంతో తల్లిదండ్రులు పిల్లల సంరక్షణ పై ఆందోళన చెందుతున్నారు. ఆడబిడ్డ కి జన్మనివ్వాలి అంటే గతంలో పెళ్ళిళ్ళు, కట్నాలు ఖర్చు లు అని భయపడే తల్లిదండ్రులు ప్రస్తుతం తమ కూతుళ్లని ఏ పశువు ఏ రూపకంగా భలికొంటాడో..ఎలా రక్షణ కల్పించాలోనని మళ్లీ భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏదిఏమైనా లైంగిక నేర నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు గైకొనాలి. ఇండ్లల్లో తల్లిదండ్రులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు భాధ్యత తీసుకుని ఎదుగుతున్న బాలికల కు మంచిచెడు వ్యత్యాసాలు, చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# ఆయిల్ పామ్ సాగులో నిరంతరం ఆదాయం

(మొదటి పేజీ తరువాయి)



దృష్టి పెట్టాలన్నారు. ఒక సీజన్లో వరి వేస్తే మరో సీజన్లో ప్రత్యామ్నాయ పంట వేయాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలలో ఆయిల్ ఫామ్ సాగు ప్రయోజనకరమైనదని తెలిపారు. ఈ పంటలో అంతర పంట కూడా సాగు చేయవచ్చని చెప్పారు. మూడు సంవత్సరాల పాటు కష్టపడితే 30 సంవత్సరాల నికర ఆదాయం ఈ పంట ద్వారా చేకూరుతుందని తెలిపారు. దీని సాగు విస్తీర్ణాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లా ఉద్యా నవన పట్టు శాఖ అధికారి ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ : మన కరీంనగర్ జిల్లా వ్యవసాయ నేలలు పామ్ ఆయిల్ పంటలకు వాతావరణం అనుకూలంగా ఉన్నాయన్నారు. మూడు సంవత్సరాల క్రితం వేసిన కొంత మంది రైతులకు గెలలు వచ్చాయని ఒక్కొక్క చెట్టుకు 18 నుండి 22 వరకు వచ్చాయని తెలిపారు. దీని ద్వారా పంట వస్తుందన్న భరోసా ఉంది కాబట్టి జిల్లా రైతులు ఎలాంటి సంకోచాలు లేకుండా ఆయిల్ పామ్ సాగు చేసి అధిక లాభాలు పొందాలని ఆయన సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం చట్టం చేసిందని ధర నియంత్రణ ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుం దన్నారు. నిత్యవసర సరుకుగా రాబోయే 50 సంవత్సరాలు ఆయిల్ పామ్ కు డిమాండ్ ఉంటుందన్నారు. అంతేకాకుండా 4 సంవత్సరాల తర్వాత అంతర్ పంటలు వేసుకోవచ్చు అన్నారు. అరటి, జాపత్రి,జాజికాయ అంతర పంటల్లో అందులో వేసుకోవాలని సూచించారు. దీని ద్వారా మూడు నుంచి నాలుగు లక్షల వరకు ఆదాయం వస్తుందన్నారు కావున రైతాంగం మంతా ముందుకు వచ్చి కచ్చితంగా ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని రైతులకు సూచించారు. ఖమ్మం అశ్వరావుపేట లో రైతులు ఏ విధంగానైతే ఆర్థికంగా అభివృద్ధి చెందారో మన జిల్లా రైతులు అదేవిధంగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.లోహియా కంపెనీ సీఈవో సిద్ధాంత్ లోహియా మాట్లాడుతూ: జిల్లాలో విలేజ్ అవుట్ రీచ్ కాంపెయిన్ ద్వారా ప్రతీ రైతు లను కలిసి బంగారు రైతులుగా మార్చడానికి లోహియా గ్రూప్ చిత్తశుద్ధితో పనిచేస్తుంది అని వివరించారు. అదేవిధంగా ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టే రైతులకు గోల్డ్ స్కీమ్, బంపర్ లక్కీడ్రా గురించి రైతులకు వివరిం చారు.సెప్టెంబర్ 4 తేదీన ఫ్యాక్టరీ శంకుస్థాపన భూమి పూజ నిర్వహించ బోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, లోహియా గ్రూప్ సీఈవో సిద్ధాంత్ లోహియా, లోహియా వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ పట్నాయక్, హర్టికల్చర్ అధికారులు బలయ్య,రోహిత్, మంజువాణి,రవళి,లోహియా మేనేజర్ భరత్, లోహియా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..

# కరపత్రాల ఆవిష్కరణ

సూర్య, హుజురాబాద్:



ఈనెల 28న హన్మకొండలో విశ్వకర్మల సంఘం ఆధ్వర్యంలో జరిగే అభినందన సభ కరపత్రాన్ని శనివారం హుజురా బాద్ పట్టణంలో విశ్వకర్మ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మలకు ఎల్టి 4th కేటగిరీ 10 హెచ్పి నుండి 25 హెచ్పి వరకు పెంచినందుకు సిఎం రేవంత్ రెడ్డికి, మంత్రివ ర్గానికి, ఎలక్ట్రిసిటీ చైర్మన్ లకు అభినందన సభ కలదని అన్నారు. అభినం దన సభకు విశ్వకర్మలు పెద్ద ఎత్తున వచ్చి అభినందన సభ సమావేశంను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణ, హుజు రాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వద్దూరు విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, బాణాల వివేకానంద, రాంపల్లి బిక్షపతి, చల్లూరి రఘు, రావుల బిక్షపతి, పంచకోటి సత్యం, సదానందం తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 25 మే 2025




# డైవర్షన్ పాలిటిక్స్ కోసమే కవిత లేఖ లీక్

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

సూర్య రాజన్న సిరిసిల్ల.

కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై ప్రజల దృష్టి మరలించేందుకే కవిత లేఖ లీక్ చేశారని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి విమర్శించారు. శనివారం సిరిసిల్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ కూతురు కవిత రాసిన లేక ఆ పార్టీ అంతర్గత వ్యవహారం అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై కేసీఆర్ కు నోటీసులు రాగానే కవిత కేసీఆర్ కు రాసిన లేఖ లీక్ అవడం బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ కు నిదర్శనమని కేకే విమర్శించారు. ఉత్తరం పేరుతో రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపారని, కుటుంబ కలహాలను కప్పిపుచ్చడానికి కేసీఆర్ కు కవిత రాసిన లేఖను లీక్ చేసి డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవకతవకలు జరిగాయని నిర్ధారించే కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన కమిషన్ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు, ఆర్థిక మంత్రి ఈటల




రాజేందర్ లకు నోటీసులు పంపినట్లు స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ చుట్టాలు కాదని, తప్పు చేయలేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్ లపై ఉందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతోనే తెలంగాణ సస్యశ్యామలమైందని హరీష్ రావు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, ఒక్క చుక్క కూడా లేని కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ప్రాజెక్టులకు నీళ్లు ఎలా అందాయో హరీష్ రావు చెప్పాలని ప్రశ్నించారు. కేవలం వరద నీటితోనే ప్రాజెక్టులన్నీ నిండాయని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కాంగ్రెస్ వాళ్లే బాంబులు పెట్టి పేల్చి ఉంటారని కేటీఆర్ మాట్లాడాడని, అప్పుడు ఎవరి ప్రభుత్వం అధికారంలో ఉందో కేటీఆర్ ఆత్మవిమర్శన చేసుకోవాలని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు చేసిన అవినీతి, అక్రమాలు బయట పడుతుంటే ఆ పార్టీ పునాదులు కదులుతున్నాయని, కెసీఆర్ ఎలాంటి అవినీతి, అక్రమాలు చేయలేదని ప్రజలు నమ్మితే మళ్ళీ అధికారం కట్టబెట్టేవారని గుర్తు చేశారు.

బీజేపీ, బీఆర్ఎస్ ఎప్పుడు ఒకటేనని, గల్లీలో కుస్తీ పడుతూ ఢిల్లీలో దోస్తీ చేస్తారన్నారు. ప్రజల మనస్సుల నుండి బీఆర్ఎస్ పార్టీ వెళ్లిపోయిందని, మళ్లీ ఆ స్థానాన్ని ఆ పార్టీ నేతలు సంపాదించలేరని విమర్శించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, నాయకులు వైద్య శివప్రసాద్, యెల్లె లక్ష్మీ నారాయణ, కొడం అమర్, మహిళా నాయకురాలు ఆడెపు చంద్రకళ, ముడుపు శ్రీదేవి, కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

సూర్య, బోయినపల్లి



కరీంనగర్ మెడి కవర్ ఆసుపత్రి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో తడగొండ గ్రామంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరంలో 150 మందికి బిపి, షుగర్, ఈసీజీ, మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. ఆస్పత్రి డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా 24/7 సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సంఘ సభ్యులు మరియు ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ , శ్రీకాంత్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసంలో అర్హులైన పేద యువతకు రుణాలు అందించాలి

**- జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి.**

**- కాంగ్రెస్ నాయకుల ప్రమేయం లేకుండా, అధికారులు పారదర్శకంగా ఎంపిక చేయాలి**

**- ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరిగిన దరఖాస్తుదారుల పక్షాన ఉద్యమిస్తాం.**

**- పథకానికి 15 వేల కోట్లను కేటాయించాలి.**

సూర్య,ముస్తాబాద్

రాజీవ్ యువ వికాసం పథకానికి రేవంత్ రెడ్డి సర్కార్ అనేక షరతులు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేస్తుందని,దరఖాస్తుదారులకు ఎటువంటి షరతులు లేకుండా రాజీవ్ యువవికాసం సబ్సిడీ రుణాలను ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పథకానికి 16 లక్షల 25 వేల 441 మంది యువతీ యువకులు దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర ప్రభుత్వం 6 వేల 250 కోట్లను కేటాయిస్తున్నామని,5 లక్షల మందికి పథకం వర్తిపజేస్తామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చెప్పారని,లబ్ధిదారులు 16 లక్షల పైన మంది ఉన్నందున ప్రభుత్వము 15 వేల కోట్లు



కేటాయించి అప్లై చేసుకున్న ప్రతి నిరుపేద యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిచేకూరే విధంగా చూడాలన్నారు. ఎంపిక ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు,ఎమ్మెల్యేలు,నాయకులు ఎవరి ప్రమేయం లేకుండా అధికారులే పారదర్శకంగా చేపట్టాలని,గ్రామీణ స్థాయిలో కొందరు పథకం ఇప్పిస్తాని చేతివాటం ప్రదర్శిస్తున్నారని సమాచారం ఉందని,అలాంటివి జరిగితే సహించేది లేదని, అలానే ఎంపిక ప్రక్రియలో బ్యాంకర్ల జోక్యం అతిగా లేకుండా చూడాలని, అధికారులే నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు యువ వికాసం పథకంలో కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశం ఇస్తామని బహిర్గతంగా చెప్పడం చాలా సిగ్గుచేటని ప్రభుత్వ సొమ్మును అధికార పార్టీ కార్యకర్తలకు అక్రమంగా ఇవ్వాలని చూస్తే సహించేది లేదని,ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగిన,అనర్హులను పథకంలో చేర్చిన దరఖాస్తుదారుల పక్షాన ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య,సంతోష్, రమేష్, శ్రీనివాస్,రాజు,భాను,శేఖర్ చారి,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఆర్ సి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

సూర్య, ఇల్లంతకుంట



రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడ పట్టణం లో జిల్లా చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించి నటువంటి జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్ హెచ్ ఆర్ సి) ఆత్మీయ సమ్మేళన కార్యక్రమా నికి విచ్చేసి, విజయవంతం చేసిన రాష్ట్ర,జిల్లాల సభ్యులకు,ఇల్లంతకుంట మండల కమిటీ చైర్మన్ కాసుపాక శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగా ణా రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగే శ్రీనివాస్,సిరిసిల్ల జిల్లా,మండల కమిటీ సభ్య లు,జనరల్ సేకరేటరీ పినికాశి మనోహర్, జాయింట్ సెక్రటరీలు నారెడ్డి రాజశేఖర్,కాసుపాక బాబు,స్టేట్ ఎగ్జ్యూటివ్ మెంబర్ అన్నాడి సత్యనారా యణ రెడ్డి, మీడియా కన్వీనర్ తిప్పారపు బ్రహ్మచారి లు హాజరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్, జిల్లా చైర్మన్ లను సన్మానించినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రక్కన మట్టి కుప్పలు పోస్తే జరిమాన

**- గాలిపల్లి పం.కార్యదర్శి అనీల్.**

సూర్య, ఇల్లంతకుంట



మండలంలోని గాలిపల్లి గ్రామ సెల్ టవర్ ఎస్సీ కాలనీ రోడ్ వద్ద మట్టి కుప్పలు వేస్తే ట్రాక్టర్ యజమానులకు రూ. 5000 లు జరిమాన విధించబడునని గాలిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి అనీల్ శనివారం ప్రకటనలో తెలిపారు. గత కొద్ది రోజులనుండి వర్షాలు కురవడం వల్ల సెల్ టవర్ ఎస్సీ కాలనీ వద్ద చెత్త, మట్టి కుప్పలు పోయడంవల్ల వర్షపు నీరు నిలవడంజరుగుతుందని,దోమలు వ్యాప్తిచెందే అవకాశం వుంటుందని, అందుకు ట్రాక్టర్ యజమానులు, గ్రామస్థులు ప్రజా గ్రామాభివృద్ధికి సహకరించగలరని కోరారు.గతంలో మట్టి కుప్పలు రోడ్డు పక్కకే వేయడంతోపలుమార్లు తొలగించినట్లు తెలిపారు.

# అన్నదాతల ఆశలపై పక్కృతి కన్నెర్ర

**- కొత్తపల్లిలో మొలకెత్తిన దాన్యంతో రైతుల ధర్నా - తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్**

సూర్య, గంభీరావుపేట

ఎన్నో ఆశలు పెట్టుకుని ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయానికి పక్కృతి కన్నెర్ర చేయడంతో అకాల వర్షాలు కురిసి అన్నదాతల ఆశలన్నీ నీటి పాలవుతున్నాయి. యాసంగి పంట కోతలు ప్రారంభించినప్పటి నుండి రైతులపై వరుణదేవుడు పగబట్టిండా అన్నట్టుగా వాతావరణ మార్పులతో ప్రతిరోజు వర్షాలు కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతున్నాయి. శనివారం గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మొలకెత్తిన ధాన్యం రోడ్డుపై




పారబోసి అన్నదాతలు ధర్నా చేపట్టారు. కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకువచ్చి రోజులు గడుస్తున్న ధాన్యం కాంటలు పెట్టడం లేదని, కొనుగోళ్లలో జాప్యం చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి లారీలు రాక తూకం వేసిన ధాన్యం కూడా అకాల వర్షానికి తడిసి ముద్దవుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తహసిల్దార్ సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలవుతుందని ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని రైతులు డిమాండ్ చేశారు.

### గురువులు విద్యతో పాటు...

# సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పాలి

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య, రాయికల్**

గురువులు విద్యతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలు నేర్పాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాయికల్ మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యంకు అనుగుణంగా బోధన చేయాలని, విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొనే విధముగా





తీర్చిదిద్దాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, బీద మధ్య తరగతి ప్రజల,చదివే పిల్లలకు ప్రైవేట్‌కి దీటుగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికత నేర్చుకొని,విద్య బోధన చేయాలని, ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సైతం టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను సందర్శించాలని కోరారు. సత్య సాయి ట్రస్ట్,ప్రభుత్వం ఆద్వర్యంలో పిల్లలకు రాగి జావ అందించాలని ప్రభుత్వన్నీ కోరడం జరిగిందన్నారు.మహిళ డిగ్రీ కళాశాలకు 5 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందని,స్వయం ప్రతిపత్తి కూడా రావడం జరిగిందన్నారు.గురువులు విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలని చెడు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారనీ,అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,జిల్లా విద్యాధికారి రాములు నాయక్, మండల విద్యాధికారి రాఘవులు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి,నాయకులు అచ్యుత రావు, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,మాజీ కోఆప్షన్ సభ్యులు మహేంద్ర బాబు, రాజేశం, చంద్రతేజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా పిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు...

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యం లో పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ మహేష్ కుమా ర్ గౌడ్ క్రమశిక్షణకు మారు పేరని, పిసిసి అధ్య క్షుడితో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, ఎన్ఎస్‌యూఐ నాయ కుడిగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించి, అసెంబ్లీ ఎన్నికల్లో అందర్నీ సమన్వయం చేసి, రేవంత్ రెడ్డికి అండగా నిల్చి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. మహే ష్ కుమార్ సేవలను అధిష్టానం గుర్తించిందనీ జీవన్ రెడ్డి అన్నారు.



గత ప్రభుత్వ పథకాలకు తోడు, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రూ.500లకే సిలిం డర్ అందజేస్తోందనీ ఎన్నికల ప్రణాళికలకు అమలు చేస్తున్నామన్నారు. దేశంలో రుణ మాఫీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, రుణ మాఫీ చేయలేక బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదనీ, రైతులకు అండగా నిలిచేందుకు కాంగ్రేస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసి, సన్నరకాలకు ఐదు వందల రూపాయల బోనస్ అందిస్తున్న మన్నారు. నిరుపేదలందరి కడుపు నింపాలని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నూరుశాతం అర్హతకు అనుగుణంగా రేషన్ కార్డులు జారి చేస్తుంద న్నారు. అన్ని రాజకీయ పార్టీల సమన్వయంతో బీ సి లకు 42 శాతం రిజర్వేషన్ కోసం ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపించారనీ, బీసీ రిజర్వేషన్‌ల పెంపులో మహేష్ కుమార్ గౌడ్ పాత్ర ఎనలేనిదనీ ప్రశంసించారు. స్థానిక సంస్థ ల ఎన్నికల్లో మహేష్ కుమార్ గౌడ్ ఆద్వర్యంలో విజయం సాధిస్తామని మహేష్ కుమార్ గౌడ్‌ను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య - కథలాపూర్**

మండలంలోని ఊటుపల్లిలో శనివారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

**- ధ్వజ స్తంభం, మంటప నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలపై ఉండాలని దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్మించ తలపెట్టిన ధ్వజ స్థంభం, మంటప నిర్మాణంకు భూమి పూజ నిర్వహించారు.అంతకుముందు ఆలయ కమిటీ నిర్వాహకులు,అర్చకులు ఆయనను పూర్ణ కుంభంతో ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పులి హరి ప్రసాద్, వాకిటి రాజ రెడ్డి, ముదాం శేఖర్, పాల నవీన్, వాకిటి రాజ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి, తిపిరెడ్డి ఆనంతరెడ్డి,గడ్డం తిరుపతి రెడ్డి, జవ్వాజి రవి తదితరులు ఉన్నారు.

## పెద్దమ్మ తల్లి వార్షిక మహోత్సవంలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య కోరుట్ల రూరల్**



యూసుఫ్ నగర్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవానికి హాజరై పెద్దమ్మ తల్లిని దర్శనం చేసుకుని అనంతరం మహా అన్నదానం కార్యక్రమంను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్, గౌడ్, మాజీ ఎంపీటీసీ ప్రియాంక, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి, నాయకులు సారుగు సురేష్, గోపు సురేష్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి, రుద్రవేణి పెద్ద పోచయ్య, చొప్పరి నారాయణ, గంగరాజమ్, బాసవేణి రమేష్, కిషన్, చొప్పరి క్రాంతి, బోండ్ల శ్రీను, రఘు ముదిరాజు సంఘ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్హత నిబంధనతో జీపిఓ పరీక్షకు చాలా మంది దూరం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఈ నెల 25 ఆదివారం జరిగే జీపీవో రాత పరీక్షకు డిగ్రీ,ఐదేళ్ల సర్వీస్‌తో పాటు ఇంటర్ విద్యార్హత పెట్టారని, దీనికి తోడు పాత సర్వీసును పరిగణనలోకి తీసుకోమని స్పష్టం చేయడంతో జిల్లాలో చాలామంది పూర్వ వీఆర్ఏలు,వీఆర్ఓలు జీపిఓ పరీక్షకు దూరమయ్యారని పూర్వ వీ.ఆర్.ఏ, వీ.ఆర్.ఓ.ల సంఘాల జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వి.ఆర్.ఏ, వీ.ఆర్.ఓ.లలో చాలా మంది విద్యార్హత లేని కారణంగా జీ.పి.ఓ పరీక్షకు దూరమయ్యారని, పరీక్షలకు అర్హత కలిగి,హాజరవుతున్న అభ్యర్థులు ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో సిలబస్ ఏమిటో తెలియక నిజంగానే పరీక్ష ఎదుర్కొంటున్నాంని ఆయన అసోసియేషన్ తరపున అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఎస్.ఐ.ని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య ఇబ్రహీంపట్నం**




ఇటీవల ఉత్తమ ఎస్‌ఎచ్‌ఓగా రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా సన్మానం పొందిన ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సన్మానం చేసారు. రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు రావడం గర్వకారణమని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏఎంసి చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కొక్కు పురుషోత్తం, మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేందేర్,సుగుణకర్రావు, సోమా ప్రభాకర్, ఆనంద్, వెంకట్, వల్గొట్ నరేష్, జనార్దన్, రమేష్, పురుషోత్తం, రాజారెడ్డి, మారుతి, రామరాజు, ముతన్న, రామనుజం, అశోక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని మనిషి నారాయణ

**- మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం సర్పరాజు పూర్ గ్రామంలో ఇటీవలే మరణించిన మాజీ మావోయిస్టు నేత కల్లూరు నారాయణ, అలియాస్ పొట్ట వత్తిని నారాయణ కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బి ఎస్ రాములు ఈరోజు పరామర్శించి కల్లూరు నారాయణ చిత్రపటానికి, శ్రద్ధాంజలి ఘటించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్యతోపాటు, వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నారాయణ యొక్క జీవితాంతం మచ్చలేని మనిషిగా జీవించాడని ఏ ఒక్కరిని కూడా ఉద్యమంలో ఉద్యమం బయట కూడా బాధ పెట్టకుండా మచ్చలేని మనిషిగా పేరు తెచ్చుకున్నందుకు గర్వకారణం అన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఆయన లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని, కనీసం ఆయన గురించి ఆయన ఎప్పుడూ ఆలోచించలేదని ప్రజల కోసమే తప్పించేవారని అన్నారు.

# ఆ దారిలో అన్ని కష్టాలే...

### - ఇక అండర్ బ్రిడ్జి వంతు - మరి ప్రయాణికుల బాధలు తీరేది ఎలా!

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని పెద్దబొంకూర్ మీదుగా కొత్తపల్లి, కాల్వ శ్రీరాంపూర్ జమ్మికుంట వరంగల్ వెళ్లాలంటే ఆ దారిలో అన్ని కష్టాలే. గతంలో పెద్ద బొంకూర్ దస్తగిరి పల్లె మధ్య కరీంనగర్ వెళ్లే రైల్వే బ్రిడ్జి కింద కొద్దిపాటి వానకి నీళ్లు నిలిచి ప్రయాణికుల కష్టాలు అంతా ఇంత కావు. ఆ కష్టాలు తొలగాయి. దస్తగిరి పల్లె కొత్తపెల్లి మధ్యలో లో లెవెల్ వంతెన వలన వర్షాలు కొడితే రెండు నుండి మూడు రోజులు వాహనాలు వెళ్లకుండా లో లేవనవంతంపై నీరు ప్రవాహంలా పోయేవి. ఇప్పుడు నిర్మాణం పనులు చేపట్టారు. ఇది పూర్తయితే నూతనంగా ఈ బాధలు కూడా తొలగిపోయేవి. కానీ 37 నం. రైల్వే గేటు





ప్రయాణికులకు అడ్డంగా మారింది. దీని బాధ అధిగమించేందుకు రైల్వే అధికారులు అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం శ్రీకారం చుట్టారు. ఇది పూర్తి అయి గేటు మూసివేశారు. కానీ నూతనంగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి ఆదిలోనే కష్టాలు మొదలయ్యాయి. ఇక ప్రయాణికుల బాధలు తీరేది ఎలా? శుక్రవారం కురిసిన వానకు అండర్ బ్రిడ్జిలో వర్షపు నీరు చేరింది. మళ్లీ ప్రయాణికుల కష్టాలు మొదలయ్యాయి. అటుగా వెళ్లే ప్రయాణికులు ఈ దారి గ్రహణం వీడేది ఎన్నడు అనే ప్రశ్న మొదలైంది. దీనిపై స్థానిక నాయకుల చొరవకోరబడింది.

**- మళ్లీ రైల్వే గేటు ఓపెన్ చేయాలి**

కొత్తపెల్లి 37 గేటు మూసి వేయడం వల్ల గ్రామం రెండు ముక్కలైంది. స్కూల్ పిల్లలు, రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే కూడా ఇబ్బందులు తప్పడం లేదు. చిన్న చిన్న పనులకు వెళ్లాలంటే మూడు నుండి నాలుగు కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వస్తుంది. దీనిపై స్థానిక నాయకులు చొరవ చూపి రైల్వే అధికారులతో మాట్లాడి గేటు ఓపెన్ చేయాలని కోరారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

### - వామపక్ష భావజాలాన్ని అంతం చేయడం ఎవరి తరం కాదు
### - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**సూర్య-గోదావరిఖని**




మావోయిస్టు (నక్సలైట్) తిరుగుబాటును నిర్మూ లించడమే లక్ష్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యు లు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న "రెడ్ కారిడార్" పేరిట మారణకాండ సృష్టించడం పట్ల ఆయన ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో పార్టీని మరింత బలమైన రాజకీయ శక్తిగా ముందుకు తీసుకెళ్తామని, వామపక్ష భావజాలన్నీ అంతం చేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మావోయిస్టు నేతలను ఎన్ కౌంటర్ పేరుతో చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని ఆరోపించారు. మావోయిస్ట్ పార్టీ ప్రభుత్వంతో శాంతి చర్చలు జరుపుతామని ఆయుధాలను పక్కన పెట్టి కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత కూడా నక్సలైట్ల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం హేయమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని చాడ డిమాండ్ చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం ప్రజల దృష్టి మరల్చడానికే ఆపరేషన్ కగార్‌ను చేపట్టిందని చెప్పారు. అలాగే సిపిఐ జాతీయ మహాసభలు సెప్టెంబర్‌లో చండీఘర్‌లో, తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఆగస్టులో మేడ్చల్ జిల్లాలో జరగనున్నాయని ఈ లోపు శాఖ, పట్టణ, మండల, జిల్లా మహాసభలు పూర్తి చేయాలని అన్నారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకరన్న, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా సహాయ కార్యదర్శి గోసిక మోహన్, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.కనకరాజ్, తాళ్ళపెల్లి మల్లయ్య, కొడం స్వామి పాల్గొన్నారు.

# తరగతి గదుల్ని ఆకర్షణీయంగా తయారు చేసుకోవాలి

### - జిల్లా రిసోర్స్ పర్సన్ ఈర్ల సమ్మయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తాము పని చేస్తున్న పాఠశాలల్లోని తరగతి గదుల్ని రంగు రంగుల బొమ్మలు, అక్షరాలు, పదాలు వివిధ విషయాలతో ఆకర్షణీయంగా తయారు చేసుకోవాలని, దీంతో పిల్లల అభ్యసనం సులభతమవుతుందని జిల్లా రిసోర్స్ పర్సన్ ఈర్ల సమ్మయ్య అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎంఈఓ సిరిమల్ల మహేష్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల అయిదో రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన పరిశీలకులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా శిక్షణకు సంబంధిం చిన పలు విషయాలను నమోదు చేసుకున్నారు. అనంతరం డీఆర్పీ ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ అమలు విషయంలో గౌరవ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, అందువల్ల 2025-2026 విద్యా సంవత్సరంలో ఎఫ్ఎల్ఎన్ లో పెద్దపల్లి జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో తాము నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో పగడ్బందీగా అమలు చేయాలని, ఈ సారి ఎఫ్ఎల్ఎన్ లో మండలాన్ని జిల్లాలోనే అగ్ర భాగాన నిలపాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్యను గణనీయంగా పెంచాలని, వారికి ఆసక్తి కలిగించే విధంగా వివిధ రకాల వినూత్న బోధనాభ్యసన ప్రక్రియలను కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించాలని ఎంఈఓ మహేష్ ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు గుంటి వేణుగోపాల్, కుసుమ దేవేందర్, పి.సదయ్య, కోయల్కర్ స్వప్న, గుండా మల్లికార్జున్, అంబాల భాను చందర్, బండారి కుమార్, బి.రాజేందర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.

## స్టేడియంలోకి వరద నీరు
## నడిచేది ఎలా? ఆడేది ఎలా?

**- వర్షాకాలంలో మరిన్ని ఇబ్బందులు ఏర్పడే అవకాశం**
**- జిఎం సార్ జరా దృష్టి సారించండి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియంలో వరద నీరు భారీగా చేరింది. శుక్రవారం రాత్రి వర్షం కురియడంతో నీరు ఎక్కడికక్కడే నిలిచింది. వర్షం భారీగా కురియడంతో ట్రాక్ మీద నీరు నిలిచింది. మరోవైపు ట్రాక్ బురదమయం అయింది. దీంతో శనివారం ఉదయం, సాయంత్రం రన్నింగ్, వాకింగ్ చేసేవారు వెనుదిరిగి పోయారు. సమ్మర్ క్యాంప్ కూడా సాగలేదు. వాలీబాల్ కోర్టు బాగున్న లోపల బేస్మెంట్ అనుకోని భారీగా వరద నీరు చేరడంతో ఆట నిలిచిపోయింది. జరా జిఎం సార్ స్టేడియం ను ఒక్కసారి పరిశీలించి స్టేడియం బాగోగులు చూడాలని స్థానిక క్రీడాకారులు, రన్నింగ్ చేసే వారు, నడిచేసే వారు కోరుతున్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుకు స్పందన

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం బురహాన్ మియా పేటలో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుకు రైతుల నుంచి విశేష స్పందన వస్తోందని ఏ ఈ వో గణేష్ తెలిపారు. బురహాన్ మియాపేటలో శనివారం 65 మంది రైతులు గుర్తింపు కార్డుల కోసం నమోదు చేసుకున్నారని తెలిపారు. సుల్తాన్ పూర్ క్లస్టర్ పరిధిలో 2293 రైతులు ఉండగా ఇప్పటి వరకు 313 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ కోసం పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగతా రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టిఎస్ పాలిసెట్‌లో
## 182వ ర్యాంకు సాధించిన వైద్య శ్రీ వరుణ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వైద్య శ్రీవరుణ్ టిఎస్‌పాలిసెట్‌లో 182వ రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారు. 2025-2026 విద్యా సంవత్సరంలో తెలంగాణ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం ఈ నెల 13వ తేదీన జరిగిన పాలిసెట్ ప్రవేశ పోటీ పరీక్షకు హాజరైయ్యారు. 182వ రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగింది.

## పిడుగు పడి నాలుగు జేర్సీ ఆవులు మృతి

**సూర్య ఎలిగేడు**





మండలంలోని శివపల్లి గ్రామానికి చెందిన రైతు దుగ్యాల పాపారావుకు సంబందించిన నాలుగు పాలిచ్చే జర్సీ ఆవులు పిడుగు పడి మృతి చెందినవి. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంలో ఆవులను ఉంచగా ఒకే సారి పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో వచ్చి చూసే సరికి అవి విగత జీవులుగా మరి కొట్టుకుంటున్నాయని రైతు కంటతడి పెట్టారు. సుమారు వాటి విలువ రూ. 1.50 లక్షల వరకు ఉంటుందన్నారు. మిగితా రెండు దూడలు ప్రాణాపాయలో ఉన్నాయని ఆవేదన చెందారు. రైతుల ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్నా ఇందిరమ్మ ప్రభుత్వం

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - 243 ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు లబ్ధిదారులకు పంపిణీ

**సూర్య రుద్రంగి**

నిరుపేద ప్రతి కుటుంబానికి స్వంత ఇంటి కలను ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రుద్రంగి మండల కేంద్రం లో 243 ఇళ్ల మంజూరు పత్రలను ప్రభుత్వ విప్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ పది రోజుల క్రితం మంత్రివర్యులు పొంగు లేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క ల చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు పత్రలను అందజేసి కొన్ని ఇళ్ల నిర్మాణాలనికి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. పుట్టిన గడ్డ ఋణ ం తీసుకోవడం కోసం మీరు ఏది అడిగిన ఇచ్చే బాధ్యత మీ బిడ్డగా నేను తీసుకుంటానని ఇప్పటి కే 243 ఇల్లు మంజూరి చేయడం జరిగిం దనీ తెలిపారు. మరో 83 ఇళ్లను వారం రోజుల్లోగా మంజూరు చేస్తానని తెలిపారు. అడుగు జగ లేని వారికోసం భూమి ఇచ్చి వారికి సొంత ఇల్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొనే వారు 400 ఫిట్స్ తగ్గకుండా 600 ఫిట్స్ మించకుండా నిర్మాణం చేసుకోవాలని, ఇంటి



నిర్మాణం మొదలు పెట్టిన నాటి నుండి దశల వారీగా నిధులు మీ మీ బ్యాంకు ఖాతాలో పడ టం జరుగుతుందన్నారు.గతంలో కేసీఆర్ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని యావత్ రాష్ట్రాన్ని మోసం చేశా రని దుయ్యబట్టారు. అనాడు ఎన్నికల సమయం లో మేము ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇల్లు మంజూరి చేయడం జరిగింది తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేస్తూ ముందుకు పోతున్నామన్నారు.. అందులో భాగంగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 ఉచిత విద్యుత్,500 సిలిండర్, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ, 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏం చేసింది అనే వారికి ఈ పథకాలు అమలు చెంప పెట్టులాంటిదన్నారు. ఎన్నికలప్పుడు మ్యానిఫెస్టోలో పెట్టకున్నా తెలుపు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం తొందర్లోనే ప్రారంభం చేసుకోవాలని, ఇల్లు నిర్మాణం కోసం ఇసుక కొం త లేకుండా చూడాలని అధికారులకు సూచిం చారు. రుద్రంగి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుప తి, తహసిల్దార్ పుష్పలత, ఎంపీడీవో నటరాజ్, హౌసింగ్ డిఈ శంకర్, ఎంపీఓ సుధాకర్ నాయకులు తూం జలపతి, సామ మోహన్ రెడ్డి, తర్రె ప్రభలత - మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గంగ నర్సయ్య, గట్ల మీనయ్య, మాడిశెట్టి అభిలా ష్, తర్రే లింగం, పూదరి మహిపాల్, కే సిరెడ్డి నర్సారెడ్డి, మైపాల్ రెడ్డి, దాసరి గంగరాజం, ఎర్రం అరవింద్, అక్కనపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, దాసు, పంచాయతీ కార్యదర్శి రాందాస్ తోపాటు లబ్దిదారులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ పై ప్రశ్నిస్తే ఎదురుదాడులా

## - సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రోటోకాల్ పై ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు దాడులకు దిగుతున్నారని, ఓడిపోయిన వ్యక్తికి హోదా కల్పిస్తున్న అధికారు ల తీరు మార్చుకోవాలని సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ హితవు పలికారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారులు బి ఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.సిరిసిల్ల నియోజక వర్గంలో ప్రోటోకాల్ పై ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు దిగుతు న్నారని ఏ హోదా లేని వ్యక్తినీ అధికారుల స్వయంగా పక్కన కూర్చోబెట్టుకొని కార్యక్రమాలు నడిపిస్తున్నారని



ఆరోపించారు.ప్రజలకు అహర్నిశలు శ్రమిస్తూ సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిని చేసిన స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫోటోను అధికారిక కార్యక్ర మాల్లో పెట్టకపోవ డం సిగ్గుచేటని అన్నారు. ఇకనుండి సిరిసిల్ల నియోజకవర్గంలో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్ర మంలో కేటీఆర్ ఫోటో పెట్టకుంటే కార్యక్రమా ల్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. రాజీవ్ యువ వికాస్ పేరిట కాంగ్రెస్ కార్యకర్తలు కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారని దీనిపై త్వరలో ఉద్యమం చేపడతామన్నారు. రాజీవ్ యువ వికాసం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు తీరు మార్చుకోవాలని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షుడు మాట్ల మధు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్,బిఆర్ఎస్ యూత్ నాయకులు చిలివేరి చిరంజీవి,ఐండి జగన్,గుండా ప్రేమ్ కుమార్, శీలం స్వామి, రత్నాకర్,అమర్ రావు, భాస్కర్ గౌడ్,ఎండి జహంగీర్,రాజేశ్వరరావు,నరేష్, బాబు, శేఖర్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలి

## -సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి. స్కైలాబ్ బాబు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఛత్తీస్‌గఢ్‌లో 27 మంది మావోయిస్టులు,ఆ పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు సహా జరిగిన ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా సీపీఎం ఖండి స్తోందని, బీజేపీ తన క్రూర వైఖరి మానుకొని మావోయిస్టుల ను చర్చలకు ఆహ్వానించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిరిసిల్ల బివై నగర్ అమృత్ లాల్ శుక్లా భవన్ లో సీపీఎం జిల్లా స్థాయి సమావేశం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజి విమల అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ మావోయిస్టుల నుండి చర్చల కోసం వచ్చిన అనేక విన్నపాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమే కాకుండా,కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నేతృత్వంలోని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కారాన్ని కనుగొనే మార్గాన్ని వదిలేసి,హింస



తో కూడిన విధానాన్ని అనుసరిస్తోందని ఇది ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ హత్యలేనని ఆయన అన్నారు.కేంద్ర హోంమంత్రి,ఛత్తీస్‌గఢ్ ముఖ్య మంత్రి చేసిన ప్రకటనలు,చర్చలు అవసరం లేదని పేర్కొన్నడమూ,ప్రజల ప్రాణాలను తీసే పనిని జరుపుతూ కొత్త తరహా ఫాసిస్టు లక్షణాల ను ప్రతిబింబిస్తున్నాయని,ఇవి ప్రజాస్వా మ్యానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. మావోయిస్టుల రాజకీయం విధానం పట్ల సిపిఎం వ్యతిరేకంగా ఉన్నప్పటికీ,చర్చల కోసం వచ్చిన వారి విజ్ఞప్తిని ప్రభుత్వం అంగీకరించి,తక్షణమే పారామిలిటరీ దళాల కార్యకలాపాలను నిలిపివేయాలని సీపీఎం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. అనేక రాజకీయ పార్టీలు,పౌర సమాజ సభ్యులు చర్చలకై విజ్ఞప్తి చేస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా నరమేధం ఆపి శాంతి చర్చలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి,కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్,అన్నల్ దాస్ గణేష్,సూరం పద్మ, గురజాల శ్రీధర్,మల్లారపు ప్రశాంత్, శ్రీరాముల రమేష్,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న పూజ లో కరీంనగర్ ఏసిపి

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ పార్వతి రాజరా జేశ్వర స్వామిని శనివారం కరీంన గర్ ఏసిపి వెంకట స్వామి కుటుం బ సమేతంగా దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకు లు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గతంలో వేములవాడ టౌన్ సిఐగా పని చేశారు.

# వేములవాడ రాజన్న సేవలో సినీ హీరో

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామిని చంటిగాడు మూవీ హీరో బాలాదిత్య,యాక్టర్ కౌశిక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకుని సేవలో తరించారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ


**సూర్య వేములవాడ**



వేములవాడ రాజన్న ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి నెలకొ ంది. భక్తులు ఉదయాన్నే ధర్మగుం డంలో పుణ్యస్నానాలు ఆచరించి కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. సుమారుగా 45 వేల 775 భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారని ఆలయ అధికారులు ప్రకటనలో తెలిపారు. సమ్మర్ హాలిడేస్ నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు.

# మనస్థాపంతో విద్యార్థిని ఆత్మహత్య

**సూర్యముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రంలో దురదృష్టకరమైన సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. పదవ తరగతి పూర్తిచేసిన గూడ స్నేహలత (16) అనే యువతి తక్కువ ర్యాంకు వచ్చిన మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ముస్తాబాద్‌కు చెందిన గూడ శ్రీనివాస్ రెడ్డి, స్రవంతి దంపతులకు కుమారుడు, కుమార్తె కలరు. కుమార్తె అయిన స్నేహలత ఇటీవల పదవ తరగతి పూర్తి చేసి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు హాజరైంది. ఫలితాల్లో తక్కువ ర్యాంకు రావడంతో తీవ్రంగా మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్నేహలత గదిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించినప్పటికీ ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వర్షాకాలానికి ముందే ఆరుద్ర పురుగు

**సూర్య గంభీరావుపేట**



ఆరుద్ర కార్తె లో కనిపించే ఆరుద్ర పురుగు ఈసారి నెల ముందే కనిపించింది. మే నెలలో వాతావ రణం చల్లబడి తొలకరి జల్లులు కురుస్తుండ డంతో నేలపై ఎర్రని బొట్టుగా మెరుస్తూ కనువిందు చేస్తు న్నాయి. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. చల్లటి వాతావరణానికి ఆరుద్ర పురుగులు వచ్చేసాయి. ఆరుద్ర పురుగులు కనిపిస్తే వర్షాలు పుష్కలంగా కురుస్తాయని రైతుల నమ్మకం. ఈ క్రమంలో గంభీరావుపేట మండలంలోని నర్మాలతో పాటు పలు గ్రామాల్లో అందమైన ఎర్రటి ఆరుద్ర పురుగులు నేలపై కనిపించాయి. ఆరుద్ర కార్తె రాకముందే పంట పొలాల్లో ఆరుద్ర పురుగులు కనిపించడం శుభసూచకం అని రైతులు అంటున్నారు.

# వర్షాలకు "మొలకెత్తిన" ధాన్యం..."రైతన్నల" దైన్యం...

## - వన్నారంలో శాశ్వత కొనుగోలు స్థలం లేక రైతన్నల తిప్పలు

**సూర్య రామడుగు**

రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం విక్రయించేందుకు సరైన శాశ్వత స్థలం లేక రైతన్నలు పొలాలలో పోసుకుంటే గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు వరి ధాన్యం మొలకెత్తి ఆవేదన చెందుతున్నారు.. వరి ధాన్యం మొలకెత్తిన పరిస్థితిపై సూర్య ప్రత్యేక కథనం...వివరాలలోకి వెళితే కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వన్నారం గ్రామం. ఆ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు శాశ్వత స్థలం లేక రైతన్నలు పండించిన వరి ధాన్యం కుప్పలను రైతుల పొలాలలో పోసుకున్నారు. ఈ గ్రామంలో కొక్కెర కుంట ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.. గత నెల రోజుల నుండి రైతన్నల వరి ధాన్యమును సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్నారు. గత





మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామంలో శాశ్వత కొనుగోలు కేంద్రానికి స్థలం లేక పొలాలలో వరి ధాన్యం రైతులు పోయడం వల్ల వరిధాన్యమంతా కుప్పలు తడిసిపోయి మొలకెత్తాయి. పొలంలో నీరు నిలవడం వల్ల బురదమయం అవడం వల్ల రైతన్నల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దీంతో రైతులు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండి పొలాలు బురదమయం కావడంతో ఫోర్ వీల్ ట్రాక్టర్లను కిరాయి పెట్టుకొని వరి ధాన్యం కుప్పలను సంచులలో నింపి రోడ్డుపైకి తీసుకురావడం వల్ల రైతులపై అదనపు భారం పడుతుంది. సింగిల్ విండో పాలకులుఅధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట కేవలం ఒక్కరోజు కురిసిన వర్షానికి నీటిపాలై మొలకెత్తిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రముకు శాశ్వత స్థలం కేటాయించినట్లయితే ఈ పరిస్థితి దాపురించదని రైతులు ఆవేదనతో వేడుకున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దత్తత తీసుకున్న వన్నారం గ్రామంలోనే పరిస్థితి ఇలాఉండటం దౌర్భాగ్య పరిస్థితి అని గ్రామ రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు.

**- నెలరోజులైనా నా ధాన్యం కొనుగోలు చేయడం లేదు గుంట హేమలత**



గత నెల 30న పొలం కోసి వడ్లను సెంటర్లో పోసి విక్రయించేందుకు పోశాను. సీరియల్ నెంబర్ల ప్రకారం కాకుండా ముఖాలు చూసుకుంటూ వడ్లను కొనుగోలు చేస్తున్నారని తన భర్త ఆరోగ్యం బాగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ నన్ను ఏం మాత్రం కనికరించడం లేదని దీంతో మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ధాన్యం మొలకెత్తిందని గుంట హేమలత అనే మహిళ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మేము వ్యవసాయం చేసుకొని ఏం లాభం.అమ్ముకుందామని జాగలేక పొలాలలో పోస్తే వర్షాలకు తడిసి మొలకెత్తి ఆరుగాలం కష్టించిన కష్టమంతా నీటిపాలైందని మహిళా రైతు బోరున విలపించింది.

# దిగ్విజయంగా తానాకాన్-2025 కరీంనగర్ మొదటి రోజు కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్**

తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్ డాక్టర్స్ అసోసియేషన్-2025 రాష్ట్ర వ్యాప్త రెండు రోజుల కాన్ఫరెన్స్‌ను అతిరథ మహాశయులైన డాక్టర్స్‌చే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. శనివారం కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన స్పెషాలిటీ డాక్టర్స్ తమ యొక్క ప్రస్తుత సమకాలీన వైద్య విధానాలను డెలిగేట్స్ కి విశదీకరిస్తూ అవగాహన పెంపొందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాండిచేరిలోని నాయర్ కారికల్ మెడికల్ కాలేజ్ నుండి విచ్చేసిన డాక్టర్ విజయ్ కుమార్ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ గూర్చి





క్షుప్తంగా తెలియపరిచినారు. ఈ సందర్భంగా కరీంనగర్, తెలంగాణాలోని వివిధ జిల్లాల నుండి 900 డాక్టర్స్ పాల్గొని వైద్య విద్యలోని నూతన ఒరవడుల గూర్చి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ఆర్గనైజేషన్ చైర్మన్, డాక్టర్ అరుణ్ కటారి ప్రెసిడెంట్ ఎలెక్ట్ తానా తెలంగాణ స్టేట్, డాక్టర్ చాల్ల శ్రీధర్, డాక్టర్ రాజకుమార్, డాక్టర్ మంగీలాల్, డాక్టర్ సునీల్ రెడ్డి, డాక్టర్ మహేష్, డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డాక్టర్ జగన్ మోహన్ రావు, డాక్టర్ బి.ఎన్.రావు, డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ టీకే నాయుడు, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ నాగ రఘురాం, డాక్టర్ విజయ మోహన్ రెడ్డి, డాక్టర్ శ్రీలత రెడ్డి, డాక్టర్ శైలజ, డాక్టర్ మమతారెడ్డి, డాక్టర్ వై. నరేంద్ర, డాక్టర్ వి.జయరాం, డాక్టర్ ఇ. శైలజ, డాక్టర్ శేష శైలజ, డాక్టర్ రవికాంత్, డాక్టర్ రమణాచారి, డాక్టర్ రామ్ కిరణ్, ఇతర ప్రముఖ డాక్టర్స్ పాల్గొన్నారు. నేటి కార్యక్రమంలో హెల్త్ మినిస్టర్ దామోదర రాజ నరసింహ, ఐ.టి. మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ట్రాన్స్పోర్ట్ అండ్ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే మానకొండూరు, మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ హోమ్ అఫైర్స్ ఆఫ్ ఇండియా మినిస్టర్ బండి సంజయ్, గంగుల కమలాకర్ కరీంనగర్ ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే, మేడిపల్లి సత్యం చొప్పదండి ఎమ్మెల్యే పాల్గొంటారని ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు తెలియజేశారు.



## ఆసుపత్రి సూపరింటెండెంట్ నారాయణ రెడ్డికి సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డిని శనివారం వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. నూతన సూపరింటెండెంట్ వల్ల ఆసుపత్రి బాగుపడి ప్రజలకు ఉపయోగపడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ నాయకులు డాక్టర్ రామలింగా రెడ్డి, పివి సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకట రెడ్డి, బిజెపి నాయకులు మాసాడి ముత్యంరావు, అలయన్స్ అధ్యక్షుడు బి. మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి టి. మాధవ రావు, రిటైర్డ్ పిడి కొన్ని రాజిరెడ్డి, ఉపాధ్యాయుడు కె. సాధానందం, ఎం. గౌరి శంకర్, వేల్పుల ప్రభాకర్, కాసర్ల శ్రీహరి, ముక్కెర కన్నయ్య పాల్గొన్నారు.

## ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంది

**- ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్**

**సూర్య కరీంనగర్ టౌన్**



ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్ కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ ప్రవేశ పెడుతున్న ముస్లిం మైనారిటీ లోన్స్, షాదీ ముబారక్‌లకు రానున్న రోజులలో బడ్జెట్ పెరుగుదలను చూసి ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుదని అన్నారు.రానున్న రోజులలో ఇంటిగ్రేట్ స్కూల్స్‌లను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతుందని అన్నారు. త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో ముస్లిం మైనారిటీలకు చోటు ఉంటుందని అన్నారు. నామినేటెడ్ పదవులలో తెలంగాణా ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తప్పక అందరికి న్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్, సమద్ నవాబ్, ఎస్క్ అక్బర్ అలీ, నేహల్ అహ్మద్, కమరోద్దీన్, లేయాక్ ఖాద్రీ, అబ్బుల్ రహేమాన్, ఎండీ కలిమోద్దీన్, అబ్బుల్ బారి, బషీర్ సలీం, జమీల్,అజీం ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లికి ఆర్థిక సహాయం

**- అందించిన హెల్పింగ్ హాండ్స్ రైజింగ్ సన్**

**సూర్య రామడుగు**



హెల్పింగ్ హాండ్స్ (NRI, USA) సహకారంతో రామడుగు మండలం కొక్కెర కుంట రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటర్మీడియట్ లో 984 మార్కులు సాధించిన చదువుల తల్లి గుల్లపల్లి అభినయకు ఇంజినీరింగ్ మొదటి విద్యా సంవత్సరానికి యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు చేతుల మీదుగా పదివేల ఆర్థిక సహాయం అందించారు..ఇంజినీరింగ్ విద్యలో భాగంగా తర్వాత మూడు సంవత్సరాలకు గాను ప్రతి ఏడాది 15 వేలు మొత్తంగా నాలుగు సంవత్సరాలకు గాను 55 వేలసహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్, రిటైర్డ్ టీచర్ తౌటు కిషన్ రెడ్డి, బత్తిని అజయ్, జేరిపోతుల మహేష్, గజ్జెల నవీన్ కుమార్, ఎండి చోటే పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన అధికార ప్రతినిధిని ఘనంగా సన్మానించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్

**సూర్య కరీంనగర్ టౌన్**



నూతనంగా నియామకం అయిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సురేష్ గండికోటను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావడం శుభ పరిణామం అని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని పార్టీ కోసం పార్టీ భవిష్యత్ కార్యాచరణ కోసం కృషి చేసి ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే యువతకి ఆదర్శంగా నిలవాలని హర్షం వ్యక్తం చేశారు.

## హుజురాబాద్ టౌన్ సిఐపై మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**



తనను బెదిరించి, ఇబ్బందుల పాలు చేస్తున్నాడని ఆరోపిస్తూ హుజురాబాద్ టౌన్ సిఐ టి.కరుణాకర్ పై హైదరాబాద్‌లో మానవ హక్కుల కమిషన్‌లో శనివారం ఫిర్యాదు చేసినట్లు హుజురాబాద్ పట్టణానికి చెందిన కొలిపాక రమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం...పట్టణంలో సర్వే నెంబర్ 23 లో 14 గుంటలు, సర్వే నెంబర్ 22లో 13 గుంటల భూమి కలదు. ఈ 13 గుంటలలో గతంలోనే ఆవుల నివాసానికై షెడ్డు వేసుకున్నాడు. అయితే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని షెడ్డుకు మరమ్మత్తులు చేసి కొంత వెడల్పు చేయడానికి ఈ నెల 20న పనిచేస్తుండగా పంజాల సమ్మయ్య, పంజాల సరోజనలు మా ఇంటికి వచ్చి అసభ్యంగా తిడుతూ కొట్టడానికి ప్రయత్నించగా పోలీసులకు ఈ విషయం ఫిర్యాదు చేయగా సిఐ కరుణాకర్ పట్టించుకోకుండా సమ్మయ్యతో పంచాయతి చేసుకోవాలని, పోలీస్ స్టేషన్‌లో నన్ను నిలబెట్టి ఇబ్బందుల పాలు చేశాడని అన్నారు. న్యాయస్థాన తీర్పులను పట్టించుకోకుండా తనను ఇబ్బందుల పాలు చేసిన సిఐపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొత్తూరు రమేష్ ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 25 మందికి జరిమానా

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో 25 మందిని పట్టుకొని వారిని హుజురాబాద్ కోర్టులో హాజరపరచగా వారికి దాదాపు 32 వేల జరిమానా విధించినట్లు జమ్మికుంట సిఐ రామకృష్ణ తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్‌లో అదేపనిగా పట్టుపడేవారు,మద్యం సేవించి పెద్ద వాహనాలు నడిపే వారికి జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని, మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపవద్దని అలా నడిపినచో వారిపై చట్టబరమైన చర్యలు తీసుకోబడతాయని జమ్మికుంట ఎస్.రామకృష్ణ హెచ్చరించారు.

## కరోనా నియంత్రణ చర్యలు ప్రజలు పాటించాలి

**సూర్య కొత్తపల్లి**

కరోనా నియంత్రణ చర్యలు ప్రతి ఒక్కరూ పాటించాలని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అనుమల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా రాకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తలతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తగా మాస్కులను ధరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# సత్ఫలితాలిచ్చిన జగిత్యాల ఎస్సి స్టడీ సర్కిల్

**- శిక్షణ పొందిన వారు 400 - ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు 60 మంది**

**- గ్రూప్ 1 మెరిట్ లిస్ట్‌లో 7గురు అభ్యర్థులు**

**- స్టడీ సర్కిల్ మళ్ళీ కొనసాగించాలని నిరుద్యోగుల వేడుకోలు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వడం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఎస్సి స్టడీ సర్కిల్ సత్ఫలితాలను ఇచ్చింది. 2022లో జగిత్యాలలోని బీట్ బజార్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ స్టడీ సర్కిల్ లో ఇప్పటి వరకు 400 మంది నిరుద్యోగులు శిక్షణ పొందగా 60 మంది వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. 70 మంది గ్రూప్ 1 శిక్షణ పొందగా 7 గురు అభ్యర్థులు మెరిట్ లిస్ట్‌లో ఉన్నారు.

**- స్టడీ సర్కిల్‌లో ప్రవేశం ఇలా...**

ఎస్సి స్టడీ సర్కిల్‌లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ లకు చెందిన అర్హులైన అభ్యర్థులకు ఎంట్రెన్స్ పరీక్ష పెట్టి ఉత్తీర్ణులైన 100 మందితో బ్యాచ్ నిర్వహిస్తారు. ఒక బ్యాచ్ లో 100 మందికి మాత్రమే అవకాశం ఉంటుంది. అభ్యర్థులు ఎంపిక చేసుకున్న కోర్సుల్లో నైపుణ్యం పొందడం కోసం స్టడీ మెటీరియల్‌తో పాటు ఫ్యాకల్టీలతో శిక్షణ ఇస్తారు. ఒక్కో బ్యాచ్ కు 5 నెలల పాటు శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తారు.

**- శిక్షణ పొందే అభ్యర్థులకు పూర్తి స్థాయిలో వసతులు**

జగిత్యాల ఎస్సి స్టడీ సర్కిల్‌లో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి అన్ని వసతులు కల్పించారు. బుక్స్, స్టడీ మెటీరియల్,




ఆన్ లైన్ లైబ్రరీ, మామూలు లైబ్రరీ, ఉత్తమ ఫ్యాకల్టీలతో తరగతుల నిర్వహణ, విశాలమైన తరగతి గదులు, రుచికరమైన భోజనంతో పాటు హాస్టల్ వసతి ఏర్పాటు చేశారు. ఈ స్టడీ సర్కిల్ ఛైర్మన్‌గా కలెక్టర్ వ్యవహరించగా సెక్రటరీగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే.రాజ్ కుమార్ అన్నీ తానై అహర్నిశలు స్టడీ సర్కిల్ ను అంటి పెట్టుకుని ఉంటూ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటంలో ముఖ్య పాత్ర వహించారు.

**- ఇప్పటివరకు 4 బ్యాచ్‌లకు శిక్షణ**

జగిత్యాలలోని ఎస్సి స్టడీ సర్కిల్ 2022 లో ఏర్పాటు చేయగా ఇప్పటివరకు 4 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందినవారిలో 60 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం గమనార్హం. చివరి బ్యాచ్ కాల పరిమితి 8 నెలల క్రితం ముగియగా తర్వాతి బ్యాచ్‌లు కొనసాగించడంలో ప్రభుత్వ ఆదేశాల కోసం వేచి చూస్తున్నారు. అయితే జగిత్యాల ఎస్సి స్టడీ సర్కిల్ సత్ఫలితాలు ఇవ్వడంతో నిరుద్యోగులు మళ్ళీ స్టడీ సర్కిల్ లో తరగతుల పునరుద్ధరణ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఎస్సి స్టడీ సర్కిల్ లో తరగతులు ప్రారంభించి శిక్షణ ఇచ్చినట్టయితే మరింత మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి స్టడీ సర్కిల్ ప్రాముఖ్యతను రాష్ట్ర స్థాయిలో చాటిచెప్పే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**- అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడం గర్వంగా ఉంది**

**కే. రాజ్ కుమార్,**


**ఎస్సి స్టడీ సర్కిల్ సెక్రటరీ,**

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సి స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది 60 మంది ఉద్యోగాలు సాధించడం గర్వంగా ఉంది. స్టడీ సర్కిల్‌లో అభ్యర్థుల కోసం అన్ని వసతులు కల్పించాం. ముఖ్యంగా ఆన్ లైన్ లైబ్రరీ, సాధారణ లైబ్రరీ ద్వారా అభ్య ర్థులకు మంచి స్టడీ మెటీరియల్ లభించింది. ఫ్యాకల్టీల ఎంపికలోనూ ఎక్కడా రాజీ పడకుండా చూశాం. విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి, హాస్టల్ వసతి ఏర్పాటు చేశాం. ప్రతి బ్యాచ్ లోనూ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం అందుబాటులో ఉన్నాం.







# అకాల వర్షాలకు పొలంలో పంట నష్టం కళ్లాల్లో ధాన్యం నష్టం

**- కర్షకుల కష్టాలు పట్టించుకొనేవారే లేరాయే**

**సూర్య చందుర్తి**

మార్చి, ఏప్రిల్ మాసలలో కురిసిన అకాల వర్షాలకు పంట పొలాల్లోఅపార వరి పంటనష్టం జరుగగా గత వారం పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు రావడం వలన మరింత నష్టం జరిగి రైతులకు దెబ్బమీద దెబ్బ పడ్డట్టు అయింది. ఇంత జరిగిన కర్షకుల కష్టాలు పట్టించుకొనేవారే లేరని రైతులు





ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చందుర్తి మండల కేంద్రంలో పులి గంగాధర్ గౌడ్ అనే రైతు కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి దాదాపు నెల 15 రోజులు గడుస్తున్న తన ధాన్యాన్ని ఇప్పటి వరకు ఐకెపి వారు కొనలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఈ ప్రభుత్వం వరి ధ్యానం తూకం వేయడంలో విఫలమైందిఅని ప్రాథమిక సహకార సంఘం ద్వారా వరి ధాన్యాన్ని తూకం వేయడంలో విఫలమైందని ఈసారి ఐకెపి సెంటర్లకు బాధ్యత అప్పగిస్తే ఐకెపి సెంటర్ల ద్వారా రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు అని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు రైతు కన్నీళ్లు పెట్టుకుంటే సంచికి రెండు రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తుంద్రుఅని ఇది ఎంత దుర్మార్గము అన్ని రైతులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు, అకాల వర్షాల ద్వారాపలు విధాలుగా నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వంను ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు.

# పాలిసెట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించిన సురభి విద్యార్థులు

**సూర్య గంగాధర**

ఇటీవల వెలువడిన పాలీసెట్ ఫలితాలలో గంగాధర మండలం మధుర నగర్ గ్రామానికి చెందిన సురభి కాన్వెంట్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం చిప్ప వీరేశం, వీర నరసయ్యలు తెలిపారు. పాఠశాలలో 10 వ తరగతి వరకు చదివిన ఎండీ అశ్రర్ అయాన్‌కు 120 మార్కులకు గాను 114 మార్కులు సాధించి 106 వ ర్యాంకు సాధించగా అలాగే ఎం. హరిషికేష్‌కు 120 మార్కులకు గాను 108 మార్కులను సాధించి 396 ర్యాంకును సాధించారు. ఇట్టి ర్యాంకులను సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.





# పిడుగుపాటుకు జోడెద్దులు మృతి

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామంలో దేశెట్టి లక్ష్మీ వీరమల్లయ్య తండ్రి పెద్దరాజయ్య ఉన్న రెండు ఎడ్లు పెద్దవి శుక్రవారం రాత్రి పిడుగుపాటుకు గురై మరణించాయి. ఎద్దులు చనిపోవడంతో ఉపాధి కోల్పోవడంతో పాటు సుమారుగా లక్షా యాభై వేల రూపాయల వరకు నష్టం జరిగినట్లు బాధిత కుటుంబ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

**- ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అవరసమైనా సహాయం చేస్తాం**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

రైతు జోడేద్దులు పిడుగు పాటుకు గురికావడం బాధాకరం, రైతు కుటుంబాన్ని ఆదుకుంటాం. అవసరాల మేరకు రైతుకు సాయం చేస్తాం అని చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం అన్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం హైదరాబాదులో ఉండగా సంబంధిత రైతును ఫోన్లో పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గంగాధర ఎమ్మార్వో అనుపమ రావు పిడుగు పాటుకు గురైన ఎద్దులను పరిశీలించారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందజేస్తామని తెలిపారు.

# జూదరులపై టాస్క్‌ఫోర్స్ దాడులు

**- తొమ్మిది మంది అరెస్ట్**

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పరువెళ్ల గ్రామంలో మూడు ముక్కల పేకాట ఆడుతున్న స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేసి తొమ్మిది మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు పరారయ్యారు. వారి వద్ద నుండి రూ. 25,470/- నగదుతో పాటు పేకాట ఆడేందుకు ఉపయోగించిన కార్డులను స్వాధీనం చేసుకున్నారు.శుక్రవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ గోపతి రవీందర్ ఆధ్వర్యంలో సిబ్బంది పరువెళ్ల గ్రామ శివారులోని ఒక ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న మూడు ముక్కల పేకాట స్థావరంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో తొమ్మిది మంది జూదరులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడగా, మరో ముగ్గురు పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో అక్కడి నుండి పారిపోయారు. పట్టుబడిన వారి నుండి స్వాధీనం చేసుకున్న నగదు, పేకాట సామగ్రిని తదుపరి చర్యల నిమిత్తం గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# పిఎం పోషణ్ కార్యక్రమము అమలులో రాష్ట్రములో జగిత్యాల జిల్లాకు ప్రథమ స్థానం

**- డిఈవోను అభినందించిన కలెక్టర్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం పోషణ్ పథకంలో మధ్యాహ్న భోజనం అమలులో రాష్ట్రములోనే జగిత్యాల జిల్లాకు ప్రథమ స్థానం లభించిందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా విద్యాశాఖను అభినందించారు. పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం విషయములో విద్యార్థులకు సక్రమమైన విధానములో, నాణ్యమైన, శుభ్రమైన పద్ధతిలో ఆహారాన్ని అందించేలా సంబంధిత జిల్లా అధికారుల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తూ, తగిన సలహాలు, సూచనలు చేస్తూ పౌష్టిక ఆహారం-ఆరోగ్యం పట్ల పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మంజూరైన మధ్యాహ్న భోజన బిల్లులను జాప్యం లేకుండా వెను వెంటనే మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు చెల్లిస్తూ విద్యార్థులకు కూడా పోషన్ పక్వాడాలో భాగంగా ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా సహకరించిన జిల్లా విద్యాధికారి కె.రాముని సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. రాబోవు విద్యా సంవత్సరంలో కూడా ఇదేవిధంగా కృషి చేయాలని సూచించారు.

# సెంటినరీ కాలనీ కల్వర్ట్ మీద నుండి పారుతున్న మురికి నీరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ శ్రీలంక క్వార్టర్‌ల నుండి శివరాంనగర్ పోతున్న రహదారిలో ఉన్న కల్వర్టు నుండి మురికి నీరు పారుతుంది. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఈ నీరంతా కల్వర్ట్ మీద నుంచి పారడం జరిగింది. సెంటినరీ కాలనీ జోన్-1,2 నుంచి వచ్చే మురికి కాలువ నీరంతా ఈ కల్వర్ట్ వద్దకు రాగానే జామ్ అయింది. అక్కడ బురదమయమైంది. దుర్వాసన వెదజల్లుతోంది. సివిల్ అధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆంగ్ల స్టోరీ కార్డులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**

రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన 5 రోజుల ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎంపీపీఎస్ రాయికల్ (ఐసి) ఉపాధ్యాయులు దొంతి సతీష్ తయారుచేసిన సరికొత్త ఆంగ్ల "స్టోరీ కార్డుల"ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ వినూత్న కార్డులు చిన్నపిల్లలకు చదువును సరదాగా మార్చడానికి, ప్రాథమిక విద్యార్థులలో పఠన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడ్డాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయుడు దొంతి సతీష్



అంకితభావాన్ని ప్రశంసిస్తూ"ఉపాధ్యాయులు ఇలాంటి సృజనాత్మక ప్రయత్నాలు మన పిల్లలలో అభ్యాసం పట్ల నిజమైన ఆసక్తిని రేకెత్తిస్తాయి" అని అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరూ ఈ 5 రోజుల వృత్యంతర శిక్షణని సద్వినియోగం చేసుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను మెరుగు పరచుకొంటూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయాలని, విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలని కోరారు. అనంతరం మండల రీసోర్స్ పర్సన్లకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ దాటుతున్న గడ్డం కుటుంబాన్ని సస్పెండ్ చేయండి

**- ఎస్సీ వర్గీకరణ సమయంలోనే వారి నిజరూపం బట్టబయలు**
**- ఐఎన్‌టియుసి నాయకులు సమ్మయ్య, దాస్**

**సూర్య-గోదావరిఖని**

కాంగ్రెస్ పార్టీ లైన్ ఎవరు దాటినా ఉపేక్షించేది లేదని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుటుంబంలో ఏమాత్రం కూడా మార్పు రావడంలేదని ఆ కుటుంబాన్ని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి ఐఎన్ టియుసి సీనియర్ నాయకులు కాంపెల్లి సమ్మయ్య, వద్దేపల్లి దాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో గత నాలుగు దశాబ్దాలుగా రాజకీయ చక్రం తిప్పినట్లు చెప్పుకునే గడ్డం కుటుంబం, పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తూ కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం మార్చే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అజాత శత్రువుగా పేరుగాంచిన, గొప్ప ప్రజానేత రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేయడం గడ్డం కుటుంబం రాజకీయ అహంకారానికి నిదర్శనం అని అన్నారు. రాజకీయ జీవితాన్ని పెద్దపల్లి జిల్లా అభివృద్ధికి అంకితమిచ్చిన శ్రీధర్ బాబు కులాలు, వర్గాలతో



సంబంధం లేకుండా అనేక మంది యువతకు నాయకత్వాన్ని అందిస్తూ గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుంటూ వస్తే వివేక్ కుటుంబం పార్టీని ఛిన్నాభిన్నం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటీవల ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తీసుకున్న ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని స్వాగతించాల్సిన సమయంలో, ఏఐసీసీ నిర్ణయాలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా వారి నిజరూపం బట్టబయలు అయిందని అన్నారు. పార్టీ లైన్ దాటి కాంగ్రెస్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా కార్యక్రమాలు చేపడుతున్న వారిని వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. పార్టీలు మారడమే అలవాటుగా మారిన గడ్డం కుటుంబం.. ఎప్పుడు ఏ పార్టీ మారుతారు తెలియని అయోమయ పరిస్థితి వారిని నమ్ముకున్న కార్యకర్తల్లో నెలకొందని, ఇప్పుడు కూడా ఆ కుటుంబం ఏదో ఒక ఆలోచన చేస్తున్నట్లు వారి ప్రవర్తనే చెబుతుందని అన్నారు. బడా పారిశ్రామికవేత్త లుగా తమను తాము చెప్పుకునే గడ్డం వివేక్ కుటుంబం దేశవ్యాప్తంగా 12 పరిశ్రమలను నెలకొల్పిందని, వారు ప్రాతినిధ్యం వహించిన పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ లో ఒక్క పరిశ్రమను కూడా స్థాపించకపోవడం వారికి ఇక్కడి ప్రజల పట్ల ఉన్న ప్రేమ ప్రస్ఫుటమవుతుందని చెప్పుకొచ్చారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన సందర్భాలు లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ స్పందించి పార్టీ లైను దాటి ప్రవర్తిస్తున్న గడ్డం వివేక్ కుటుంబాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వారు మరో మారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఐఎన్ టియుసి నాయకులు సదానందం, ట్రైసన్ శ్రీనివాస్, గడ్డం కృష్ణదేవి భూమయ్య, లాగిశెట్టి ఆంజనేయులు, నయీం, వెంకటేశ్వర్లు, కంకణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులు విడుదల చేయకపోతే మంత్రుల ఇండ్ల ముట్టడి

**- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**

**సూర్య, హుజురాబాద్**

దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహిస్తుందని, తమకు న్యాయం జరగకపోతే మంత్రుల ఇండ్ల ముట్టడి జరుపుతామని దళితబంధు సాధన సమితి నాయకులు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలని కోరుతూ దళిత బంధు సాధన సమితి నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 16 నెలలుగా రెండవ విడత నిధుల కోసం అనేక కార్యక్రమలు చేసిన ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. జనవరి 27న కార్పొరేషన్ ఈడి నుండి ఆర్డర్ కాపీ జారీ చేసినప్పటికి గ్రౌండింగ్ ప్రక్రియ మొదలు కాలేదని, ఈ విషయంపై అనేక సార్లు



ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతి పత్రం అందించామని అన్నారు. జూన్ 2వ తేది నుండి మొదలు పెడుతున్నాం అని ఈడి చెప్పారని, మొదటి ప్రాధాన్యత 5 లక్షల వారికి ఇవ్వాలని అన్నారు. వెహికిల్స్ తీసుకున్న వాళ్లకు 9లక్షల పైనే మంజూరు చేసారు, అయినప్పటికి మళ్ళీ వాళ్ళకే మిగిలి ఉన్న నిధులు మంజూరు చేయడానికి జిల్లా కలెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడి లిస్ట్ తయారు చేస్తున్నారని అన్నారు. ఇలా జరిగితే దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో బాధితులం అంత ఏకమై కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. కడుపుకాలి రోడ్డెక్కి పోరాటాలు చేసింది మేము, అరెస్టులు అయింది మేము, కేసులు మేసుకుంది మేము, ఇప్పటి వరకు పూర్తిగా 10 లక్షలు తీసుకొని వాళ్ళు ఉన్నారు. అలాగే డైరీ ఫర్మ్ పెట్టుకున్న వాళ్లకు 1,50,000 వచ్చి వారి ఖాతాలో 8,40,000 ఉన్న వాళ్ళు ఉన్నారు. మొదటగా 10 లక్షలు, 8,40,000 లక్షలు 5 లక్షల వాళ్ళకు ఇచ్చిన తరువాతే మిగితా వాళ్ళకు మంజూరు చేయాలని అన్నారు. లేని పక్షంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పారీ నాయకుల ఇంటి ముట్టడి, మంత్రుల ఇంటి ముట్టడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి సభ్యులు కోలుగూరి నరేష్, శనిగరపు రవీందర్, చిరంజీవి, సరిత, సౌజన్య, కోమల, సమ్మక్క, రాజేష్, వంశీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి అని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరి కొన్ని రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కు కృషి చేయాలని తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగర కాంగ్రెస్ కార్యాలయంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి తాజొద్దీన్, కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ గుండేటి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు వారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహేశ్ కుమార్ గౌడ్ చేసిన సేవలను గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ తిరుగులేకి శక్తిగా ఎదుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అక్బర్, ధన్నాసింగ్, ఉమాపతి,తోట అంజయ్య,సుదర్శన్, జీడి రమేష్,అస్తపురం రమేష్, పెద్ది గారి తిరుపతి,గడమల శ్రీనివాస్,సయ్యద్ ల్కెక్, కమ్రుద్దీన్,బీసీ సెల్ నాయకులు లింగమూర్తి, గాలి అనిల్ కుమార్, ముల్కల యోనా, మహమ్మద్ ఇమ్రాన్,మహమ్మద్ మిరాజ్,బషీర్, భారీ,అష్రఫ్,హనీఫ్ మాసూమ్ ఖాన్, లక్కీరెడ్డి కిరణ్ రెడ్డి,ముల్కల కవిత,మొహమ్మద్ షబానా,అస్తపురం తిరుమల,ఊరడి లతా,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ 60వ జన్మదిన వేడుకలు వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్, పండ్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్సీ, టీపిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పై ఎంతో కృషి చేసిన మహేష్ కుమార్ గౌడ్ చేసిన సేవను గుర్తించి కేంద్ర పార్టీ పెద్దలు మల్లికార్జున కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రానికి టిపిసిసి అధ్యక్షులుగా నియమించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిన్నాల అయిలయ్య, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, ధర్మకర్త జున్నుతుల మధుకర్ రెడ్డి, నాయకులు ఈదునూరి పైడి కుమార్, ఒరేం శ్రీనివాస్, కర్ర తిరుపతి రెడ్డి, ఉయ్యాల నాగరాజు, కర్ర గురు, లింగాల, ప్రపంచ రెడ్డి, మర్రి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరుకల్లా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం

**- కన్నాలా సింగిల్ విండో చైర్మన్ మనోహర్ రెడ్డి**

**సూర్య పాలకుర్తి**



ఈ నెలాఖరుకల్లా రైతుల నుండి ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులకు ఎక్కడ కూడా అన్యాయం జరగకుండా చూస్తామని కన్నాల సింగిల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన సింగిల్ విండో పరిధిలోని కన్నాల ఎలకలపల్లి జీడి నగర్ రాణాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు కొన్ని సెంటర్లలో ధాన్యం కొనుగోలు పూర్తి అయిందని ఆ సెంటర్లను మూసి వేయడం జరిగిందని అన్నారు. సెంటర్ నిర్వాహకులు ధాన్యం కొనుగోలులను వేగవంతం చేయాలని హమాలీల కొత్త లేకుండా చూసుకోవాలని మనోహర్ రెడ్డి సూచించారు. ఆయన వెంట వ్యవసాయ అధికారి ప్రమోద్ కుమార్ ఆయా సెంటర్ల నిర్వాహకులు ఉన్నారు.

# క్రమ-శిక్షణకు మారుపేరు ఎన్.సి.సి

-మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

క్రమశిక్షణకు, దేశభక్తికి మారుపేరుగా ఎన్.సి.సి నిలుస్తుందని, ఎన్.సి.సి కోర్సు పూర్తయిన తర్వాత భారత సైన్యంలో చేరి దేశానికి సేవలందించాలని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ లో 9 తెలంగాణ బెటాలియన్ కరీంనగర్ కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ ఏకే జయంత అధ్యక్షతన జరిగిన 12 రోజుల అడ్వాన్స్ లీడర్ షిప్ క్యాంప్ ముగింపు సమావేశం జరిగింది. సందర్భంగా ఆయన



మాట్లాడుతూ యువతను ఉత్తమ భారత పౌరులుగా తీర్చేందుకు ఎన్.సి.సి ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. కమాండెంట్ లెఫ్టి నెంట్ కల్నల్ ఏ.కే జయంత మాట్లాడుతూ క్యాడేట్లకు ఎన్.సి.సి తరపున ఎన్నో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని, వీటిలో కావలసిన నైపుణ్యాలను బోధిస్తామని అన్నారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్.సి.సి క్యాడేట్లు శిక్షణ పొందడం సంతోషకరమని అన్నారు. కళాశాల ఎన్.సి.సి అధికారి మేజర్ డాక్టర్ కె. రవీంద్రబాబు మాట్లాడుతూ... క్యాంపుతో వారు కొత్త అంశాలను నేర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి 9 తెలంగాణ బెటాలియన్ ఏవో లెఫ్టినెంట్ కల్నల్ కృష్ణ, సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, సుబేదార్ సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- తక్షణమే ఎద్దుల మృతికి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్

**సూర్య, గంగాధర**

గంగాధర మండల పరిధిలోని కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దేశెట్టి లక్ష్మీ వీర మల్లయ్య అనే రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతి చెందగా విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ తనకున్న వ్యవసాయ పొలంలో తన రెండు ఎద్దుల ద్వారానే వ్యవసాయం చేసుకుని జీవనం కొనసాగించే వాడని, ఇప్పుడు తన రెండు ఎద్దులు మృతి చెందడంతో దాదాపు రూ. రెండు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని,బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధి కొత్తపల్లి లో స్పందన అనాధాశ్రమంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కార్యకర్త నుండి మొదలైన తన రాజకీయ ప్రస్థానం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా, యువజన కాంగ్రెస్ అధ్యక్షు నిగా కాంగ్రెస్ పార్టీకి గొప్పగా సేవలందించినందుకు గాను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా శాసనమండలి సభ్యునిగా నియమించారని అన్నారు కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తకు ఏదో ఒక రోజు గొప్పగా అవకాశం వస్తదనడానికి ఉదాహరణ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అని రానున్న రోజులలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలు సహకార సంఘాల ఎన్నికలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో గొప్పగా ముందుకెళ్లి విజయం సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిలువేరి రాజమౌళి యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ సందాని తూర్పాటి రాజు సోమిడి అభిలాష్ తూర్పాటి జస్వంత్ వానరాశి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**

సామర్థ్యాల సాధన కోసం ప్రభుత్వ ఉపాధ్యాయులకు గత ఐదు రోజులుగా హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈఓ కోర్స్ డైరెక్టర్, మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనలో అత్యాధునిక సాంకేతికతను జోడించి విద్యాబోధన చేయాలనే ఆలోచనలతో అన్ని అంశాలలో శిక్షణ ద్వారా పిల్లలకు మంచి విద్యను అందించవచ్చని అన్నారు. నైపుణ్యాలను మెరుగుదల పరుచుకొని అభ్యసన ఫలితాలను సామర్థ్యాలకనుగుణంగా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గాజుల ఆంజనేయులు, పత్తెం శ్రీనివాస్, ముశం సత్యరాజం, దానపల్లి శ్రీనివాస్, అల్లి శ్రీనివాస్, తంగేళ్లపల్లి శ్రీనివాస్, దోమల సదానందం, సాహెదా సల్మా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శ

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలంలో బావుసాయిపేట గ్రామానికి బిజెపి నాయకుడు గొల్లపల్లి రాము కుమార్తె నక్షత్ర, కర్నాల రాములు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ శనివారం పరామర్శించారు.ఆయన వెంట ఎక్కల్ దేవి కొమురయ్య, బైరగోని సురేష్, బరకం రమేష్, బూత్ అధ్యక్షులు సురభి సురేష్, గుంటి పర్శరాములు, మల్లవేని విజయ్, కర్నాల కృష్ణస్వామి, బైరగోని శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం, యువత ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య, కోరుట్ల టౌన్**



కరీంనగర్ మెడిక వర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం రోజున కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం ఆవరణలో ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 200 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు జనరల్ ఫిజీషియన్ మరియు డాక్టర్ అబ్దుల్ వారిస్ ఉస్మానీ జనరల్ & లాపరోస్కోపిక్ సర్జన్ వైద్య పరీక్షలు చేశారు.అవసరమైన వారికి షుగర్,బీపీ,2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ...ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్,ఉపాధ్యక్షులు కటకం వినయ్,ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కుమార్,ఎక్కల దేవి రాంచందర్,పడాల గణేష్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆడెపు మధు- కమల యువత ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్,రాడం మహేందర్ ఆడెపు నరేష్,మరియు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్,దాసరి చంద్రశేఖర్,సాయితేజ,కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాసం పథకానికి హాజరైన దరఖాస్తుదారులు

**సూర్య, ఎండపల్లి**




నిరుద్యోగ యువకులకు జీవనోపాధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాసం పథకానికి ఇంటర్వ్యూలకు భారీ ఎత్తున నిరుద్యోగులు హాజర య్యారు, గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఇంటర్వ్యూలకు నిరుద్యోగ యువకుల నుండి అనూహ్య స్పందన లభించింది, శనివారం నిర్వహించిన బీసీ దరఖాస్తుదారులకు బ్యాంకుల వారీగా ఇండియన్ బ్యాంకు పాత గూడూరు 118, ఎస్బిఐ వెల్గటూర్ 46 తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కుక్కల గూడూర్,25 తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాజారాంపల్లి 91, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధర్మారం 110, బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తపేట 74 ,కే డి సి సి బ్యాంక్ వెల్గటూర్ 14 ,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ధర్మారం 171, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కప్పారావుపేట 2, మొత్తం 671 దరఖాస్తుదారులు హాజరైనారని, కాగా ఇతరత్రా కారణాలవల్ల ఇదివరకు ఇంటర్వ్యూలకు హాజరు కాని దరఖాస్తుదారులు సోమవారం హాజరు కావచ్చు అని ఇన్చార్జ్ ఎంపీడీవో ఈ నరేష్ కుమార్ తెలిపారు,

## పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

–తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం

**సూర్య, గంగాధర**



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కల్యాడపు ఆగయ్య అన్నారు. గంగాధర మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ చొప్పదండి నియోజకవర్గం ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలో మండల అధ్యక్షులు ని నియమించాలని, గ్రామ స్థాయి లో అన్ని పదవుల ను పూర్తి చెయ్యాలని ఆదేశించారు.. తెలుగుదేశం పార్టీ ని నియోజకవర్గం వర్గం లో బలోపేతం చెయ్యాలి చొప్పదండి లో మునిపటి లా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరావేయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో గంగాధర టిడిపి మాజీ మండలాధ్యక్షుడు మల్యాపురం రాజేశం గౌడ్, వైద భూపతి, కొడిమ్యాల నర్సయ్య, పూరేళ్ళ మనోజ్ గౌడ్, గంటె మునిందర్, జవ్వాజి కాంతయ్య, నెల్లి కానుకయ్య, దొపతి సత్యం, ఉప్పు నారాయణ, మంగళరావు శ్రీనివాస్ రెడ్డి, ఒరుగల్ల తిరుపతి, ఎలిగేటి శ్రీను, గజ్జెల కరుణాచరి, ముదిగంటి బాలు, కొలిపాక వినోద్ కుమార్, జరతి నర్సయ్య, మిష్టిన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో టీపీసీసీ జన్మదిన వేడుకలు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలో శ్రీ గాయత్రీ అనాథ వృద్ధాశ్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ సేవలు అమోఘమని కొనియాడారు. ఆయనే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్లు అల్లే గంగసాగర్, దాసరి ప్రవీణ్, ఆడెపు సత్యం, దాసరి శుభాష్, వీరబత్తిని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ప్రవీణ్ రావు, భిక్షు, నిరంజన్, క్రాంతి, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహేష్ కుమార్ గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు 20వేలు అందించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, మల్యాల**



మల్యాల మండలంలోని సర్వాపూర్ గ్రామ పరిధిలో గల కొత్తపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు.. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 20వేల నగదు సహాయం పంపించగ స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అంబేద్కర్ సంఘ నాయకులకు అందించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోమల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ బత్తిని మల్లీశ్వరిశ్రీనివాస్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి తక్కల్లపెల్లి సింగిల్ విండో ఛైర్మన్ తొట్ల చంద్రశేఖర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, కనకట్ల జలం, శనిగరపు తిరుపతి,నక్క అనిల్ ,జంగిలి హన్మంతు ,సదశివరెడ్డి,బండి రవి గౌడ్, రమణ లక్ష్మణ్ చారి సంజీవ్ శ్రీనివాస్ అన్నారు

### ప్రతి ఒక్క నిరుద్యోగ యువతకు

# ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు కంపెనీల సహకారంతో ఉద్యోగాల కల్పన
- సింగరేణి సహకారంతో మరిన్ని జాబ్ మేళాలు
- దొరికిన అవకాశాన్ని అందుకొని పై అవకాశాల కోసం ప్రయత్నించాలి
- వైరాలో జాబ్ మేళా ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు
- జాబ్ మేళాకు విశేష స్పందన - వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- సింగరేణి ప్రాంతాల్లోని 14 నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణకు సంసిద్ధం
- సి అండ్ ఎండి నేనావత్ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ యువత తమకు ఉద్యోగ ఉపాధి అవకాశం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నారని, వారి కలలు నిజం చేస్తూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. వైరా పట్టణంలో సింగరేణి సహకారంతో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సభా కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షత వహించగా సంస్థ చైర్మన్ మరియు ఎండి నేనావత్ బలరాం నాయక్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పరంగా ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు కల్పించామని, మరో 30 వేల ఉద్యోగాలను కల్పించబోతున్నామని, అలాగే రాజీవ్ యువ వికాసం పేరుతో తొమ్మిది వేల కోట్ల రూపాయలతో జూన్ 2న నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నామన్నారు. అదనంగా ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగ



యువతీ, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగరేణి సహకారంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో యువతీ యువకులు తమకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నిర్వహించిన ఈ జాబ్ మేళా పూర్తి స్థాయిలో విజయవంతమైనది, ఇందుకు సహకరించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రికి సింగరేణి సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సింగరేణి సంస్థ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ సహకరిస్తున్నారని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్వయంగా ఒడిశా రాష్ట్రానికి వచ్చి సింగరేణి సంస్థకు అక్కడ కేటాయించిన నైనీ బ్లాక్‌ను ప్రారంభించడానికి ప్రత్యేక కృషి చేశారని, వారి వల్ల సింగరేణి సంస్థ ఒక జాతీయ సంస్థగా ఎదిగిందన్నారు. ఆయన ఆదేశం మేరకు సింగరేణి విస్తరించి ఉన్న 14 నియోజకవర్గాల్లో ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించడానికి సంస్థ పూర్తి సహకారం అందించబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు కూడా పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళా కార్యక్రమంలో వివిధ కంపెనీల వారు నిరుద్యోగ యువతీ, యువకులను ఇంటర్వ్యూ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ముఖ్య అతిథులు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. వైరా పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకుల ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం హైదరాబాద్ కు చెందిన సుమారు 100 కంపెనీల వారు ఇక్కడ జాబ్ మేళాలో పాల్గొన్నారు. రికార్డు స్థాయిలో సుమారు 5,800 మంది నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళా కు హాజరు కావడం విశేషం. సింగరేణి సహకారంతో జాబ్ మేళాకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

## మన చారిత్రక వైభవాన్ని భావితరాలకు అందించాలి

**- జిల్లా విద్యాధికారి కే. రాము నాయక్**

**సూర్య,రాయికల్**



మన దేశ చారిత్రక వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని జిల్లా విద్యాధికారి కే.రాము అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షణ చేశారు. అనంతరం పట్టణంలోని చారిత్రక కట్టడమైన త్రికూట ఆలయాన్ని ఆయన సందర్శించి,దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ సాంస్కృతిక చారిత్రక వైభవానికి ఆలయాలు ప్రతీక అని,ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత,సానుకూల దృక్పోణం అలవడుతుందని,భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ పక్షాన ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్,ప్రధాన అర్చకులు యం.సతీష్ శర్మలు,ఉపాధ్యాయ సంఘాల పక్షాన టి.పి.ఎం.ఎస్. ఈ.యు.రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,తపస్ జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వర శర్మ,పి.ఆర్.టి.యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి గాజెంగి రాజేశం,హిందూ ఉపాధ్యాయ సమితి జిల్లా బాధ్యులు డి జితేందర్ రెడ్డి,అక్కినపెల్లి సతీష్,రాచర్ల శ్రీనివాస్ తదితరులు స్వామి వారి శేష వస్త్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, ఏ ఆర్ అక్బర్, శ్రీరాముల అమరేందర్, చిటిమెల్లి రంజిత్ గుప్తా, నేమూరి భూమయ్య, ఎంబేరి నాగభూషణ్, పెండెం రమేష్, చిట్యాల లక్ష్మీనారాయణ,చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చన్న, డాక్టర్ రమేష్, ముల్క ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయాన్ని శ్లాఘిస్తూ తిరంగా యాత్ర



**సూర్య,రాయికల్**

భారత త్రివిధ దళాల సాహసోపేత విజయాన్ని చాటి చెప్పిన "ఆపరేషన్ సింధూర్" విజయాన్ని పురస్కరించుకుని బిజెపి రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పాత బస్టాండ్ నుండి భరత మాత విగ్రహం వరకు తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ,దేశభక్తి, ఐక్యత,సమైక్యతను ప్రజల్లో మరింత బలపరచాలనే లక్ష్యంతో ఈ తిరంగా యాత్ర రాయికల్‌లో చేశామని,త్రివిధ దళాల ధైర్య సాహసాలను స్మరించు కుంటూ దేశానికి భారతీయుల మద్దతును చాటేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని అన్నారు. భారతదేశం దిక్కు చూడడానికి పాకిస్తాన్ గజ గజలాడుతుందని,త్రివిధ దళాల శక్తి ముందు పాకిస్తాన్ తలవంచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బన్న సంజీవ్,కునారపు భూమేష్, శ్రీకాంత్ రెడ్డి,సామల్ల సతీష్,సాయి రాజ్ గౌడ్,నరేందర్,సీనియర్ నాయకులు కుర్మ నారాయణరెడ్డి,మల్లారెడ్డి,గాజెంగి అశోక్,ఆసరి మల్లేష్ బొమ్మకంటి రాంగోపాల్, మోటకాడి మోహన్ రెడ్డి,అల్లె నరసయ్య,దాసరి సంతోష్,తొగిటి గోపి,రాజేష్,గంగా రాజం, వెంకటాద్రి, రాజేశం, బొంగోని భూమా గౌడ్ నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రాజీవ్ వికాస పథకం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల పరిధిలోని రాజీవ్ యువ వికాసం పథకం 2024-2025 సంవత్సరానికి గాను బ్యాంకు అనుసంధాన స్వయం ఉపాధి వృత్తి గత రుణాల కోసం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న SC కార్పొరేషన్ సంబంధించిన దరఖాస్తుదారులు శనివారం జరిగిన ఇంటర్వ్యూ కి 538 మంది హాజరు అయినట్లు ప్రజా పరిషత్ కార్యాలయం వారు తెలియజేశారు. అలాగే రేపు అనగా ఆదివారం బీసీ కార్పొరేషన్ సంబందించిన దరఖాస్తు దారులు ఉదయం 10 గంటలకు హాజరు కావాల్సిందిగ తెలియజేశారు.

## పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య సెంటినరీ కాలనీ**



పంజాబ్ నేషనల్ బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సంస్థ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ అన్నారు. కొత్తగూడెంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి మొదటి బ్రాంచ్‌ను ముఖ్య అతిథిగా సింగరేణి సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా రూ.40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్మికులకు ఈ బ్యాంక్ ద్వారా ఉత్తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషన్ బ్యాంక్ డిప్యూటీ జీఎం, సికింద్రాబాద్ సర్కిల్ హెడ్ సుజిత్ కుమార్ ఝా, జీఎం(పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## రాజీవ్ వికాస పథకం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**సూర్య కోరుట్ల రూరల్**




మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిపొందుటకు దరఖాస్తూ చేసుకున్న బీసీ కార్పొరేషన్ లబ్ధిదారులకు మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వోదెల రామకృష్ణ, డి.కృపాకర్ ఎంపీవో, వేణు టీసి, కార్పొరేషన్, ఏపీఎం శంకర్, వివిధ బ్యాంకు మేనేజర్లులు, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.అదే విధంగా రేపు కూడా బీసి కార్పొరేషన్‌కు సంబంధించిన లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయని మండల అభివృద్ధి అధికారి వోదెల రామకృష్ణ తెలిపారు.

## ఘనంగా టీపీసీసీ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలు

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకలో టీపీసీసీ సెక్రటరీ అంజనకుమార్, పొన్నంసత్యనారాయణ ముఖ్య అతిదిగా హాజరై కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కట్ల సతీష్, కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, యస్వాడ రాజకుమార్, దుబ్బసి కుమార్, జేరిపోతుల వాసు, కుతటి శ్రీనివాస్, రాపర్తి రాజు, బైరి మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.


# పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు

**- కోనరావుపేట మండల కేంద్రంలో 561 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,**

**సూర్య, కోనరావుపేట**

పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సొంత ఇల్లు కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో ముందుకెళ్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలో రెండో విడతగా 561 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వు పత్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ. ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇండ్ల మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో 3500 మంది లబ్ధిదారులకు మంజూరు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇళ్లు నిర్మించుకొని ప్రభుత్వం నుండి సహాయం పొందవచ్చున్నారు.మండల అభివృద్ధిలో భాగంగా బ్రిడ్జిల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్



కుమార్ ఝూ మాట్లాడుతూ,...561 మంది లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేశామన్నారు. ఇంటి నిర్మాణం నాలుగు దశల్లో పూర్తి చేయాలని అన్నారు. ప్రతి దశ తర్వాత సహాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతుంది. బేస్మెంట్ తర్వాత రూ.1 లక్ష, గోడలు పూర్తయితే మరో లక్ష, స్లాబ్ తర్వాత రెండు లక్షలు, పూర్తి అయిన ఇంటికి చివరి లక్ష మొత్తం రూ.5 లక్షలు అందజేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేసేందుకు పైరవీలు అవసరం లేదని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తక్షణమే ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించనున్నామని, రవాణా ఖర్చులు మాత్రమే లబ్ధిదారులు భరించాలని చెప్పారు. 30 రోజులలోపుగా నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల ఇళ్లు రద్దు అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు., పెట్టుబడి లేని నిరుపేదలకు మహిళా స్వయం సహాయ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, హౌసింగ్ పిడి శంకర్, తహశీల్దార్ వరలక్ష్మి, ఎంపిడివో శంకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, ప్రభాకర్ రెడ్డి, నాగభూషణం,మాజీ జడ్పీటీసీ గొట్టె రుక్మిణి,నాయకులు నాలుక సత్యం,పల్లె రవీందర్ రెడ్డి, జగడి బాపురెడ్డి,రాస రవీందర్ రెడ్డి,బొర్ర రవీందర్,యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్,పాకాల వినయ్ గౌడ్, అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే ఎన్నికలు నిర్వహించాలి

**- పల్లెలో బీసీ జెండాను ఎగురవేయడమే మా లక్ష్యంగా -బీసీ ఆజాది ఫెడరేషన్ అధినేత జక్కని సంజయ్ కుమార్**

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బీసీ మేలు కోలుపు రథ యాత్ర శనివారం గోదావరిఖని పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా పూలే, అంబేద్కర్, కొండ లక్ష్మణ్ బాపూజీ, అమరుల స్థూపం వద్ద ఆ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా, పేదవారుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో



మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని ఆరోపించారు. విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించడం తోపాటు జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని డిమాండ్ చేశారు. కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతు పోరాడుతున్నా ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయలేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఆవేదన చెందారు. దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని, విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాల్లో బీసీలు వారి వాటా సాధించినప్పుడే వారికి నిజమైన విముక్తి లభిస్తుందని అన్నారు. బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి, పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ యాత్ర కు స్థానిక బీసీ నాయకులు గట్ల రమేష్, మాజీ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్, సింగరేణి బీసీ కార్మిక సంఘం నాయకులు నవీన్, కోటేశ్వర రావు తదితరులు స్వాగతం పలికారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు చిందం సునీత, నాయకులు బండ నిఖిల్, వద్దేపల్లి మనోహర్, గుమ్మాల శ్రీనివాస్, జక్కని శ్రీకాంత్, అశోక్ తదితరులతోపాటు పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు మెడికల్, క్యాంటీన్ సౌకర్యాలు కల్పించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికుల కు మెడికల్, క్యాంటీన్ సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని డైరెక్టర్ (పా)కొప్పుల వెంకటేశ్వర్లు కి ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్




వినతిపత్రం అందజేశారు. సెంటినరీ కాలనీ లోని జీఎం కార్యాలయంలో ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ నాయకత్వంలో డైరెక్టర్(పా) కొప్పుల వెంకటేశ్వర్లు ని ఐఎన్టీయూసీ నాయకులు కలిశారు. కాంట్రాక్టు మరియు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు మెడికల్, క్యాంటీన్ సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చి వారి కోసం సంస్థ స్థాయిలో ఒక ప్రత్యేక జనరల్ మేనేజర్ (పర్సనల్) నియమించడంతో పాటు, ప్రతి ఏరియాలో ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తే, ఉద్యోగుల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి, ధర్మపురి, కంపెల్లి సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్లు సదానందం, దేవి భూమయ్య, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు ఉడుత శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ టీ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య, మల్యాల**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా సోనియా గాంధీ



గుడి వద్ద నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ వైద్యుల అంజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి మల్యాల తక్కళ్లపల్లి సింగల్ విండో చైర్మన్ లు ముత్యాల రామలింగ రెడ్డి తొట్ల చంద్రశేఖర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ యువజన మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి మ్యాక లక్ష్మణ్ నేరెళ్ల సతీష్ రెడ్డి ముత్యాల నరసింహారెడ్డి ముప్పారపు సాగర్ తాళ్ల హరినాథ్ కటకం వినయ్ సుల్తాన్ సుదర్శన్ దూడం రామాంజనేయులు గుర్రం వెంకన్న గౌడ్ నక్క అనిల్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# పుట్ట మధు ఆరోపణలు సిగ్గుచేటు

**- డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య**

**సూర్య, పాలకుర్తి.**

మాజీ శాసనసభ్యులు ఆరోపణలు సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుర సమ్మయ్య ఆరోపించారు. శనివారం బసంత్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల



సమావేశంలో సుర సమ్మయ్య మాట్లాడుతూ పుట్ట మధు ఉనికి కొరకు పోరాడుతున్నాడని ఎద్దేవా చేశారు. జనాలు మర్చిపోతారు అనుకున్న ప్రతిసారి ఏదో ఒక నిరాధారమైన ఆరోపణలు వేస్తూ తన ఉనికి కొరకు పాకులాడుతున్నాడని ఆయన అన్నారు. ప్రోటోకాల్ విషయంలో ఆయన చేస్తున్న ఆరోపణలు అర్ధ రహితమని అన్నారు. దయ్యాలు వేదాలు అందించినట్టుగా ఆయన మాట్లాడటం చూస్తుంటే జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. అడ్వకేట్ దంపతుల హత్యతోపాటు అనేక నేరపూరిత చరిత్ర కలిగిన పుట్ట మధు శ్రీధర్ బాబు పైన శీను బాబు పైన ఆరోపణలు చేయడం పై సమ్మయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖకు చెందిన ఒక ఉన్నతాధికారి అయిన శైలజ రామయ్యారు కూడా ఆయన విషయం కక్కడం పట్ల కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సరస్వతి పుష్కరాలను కోట్ల ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పుణ్య కార్యక్రమం పట్ల కూడా ఆయన తన అక్క సును కక్కడం పై సమ్మయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇకనైనా పుట్ట మధు తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు అరకాల సతీష్ భూతతగడ్డల రమేష్ ముదిరాజ్, సుర సంతోష్, శిలగాని రాజేశం, కుమార్ తో పాటు కుమార్ గౌడ్ సంపంగి కుమార్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సంరక్షణ భాధ్యత మన అందరిది

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

పారిశుధ్య కార్మికుల రక్షణ ,భద్రత గౌరవం ,వారిని కాపాడు కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని డిపిఓ మదన్ మోహన్, డిఆర్డిఓ రఘు వరన్ లు సూచిం చారు



యునిసెఫ్ ఆధ్వర్యంలో ఐడిఓసి లో మండల పంచాయతీ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, పారిశుధ్య కార్మికులకు శనివారం జరిగిన శిక్షణలో పాల్గొన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ నాటికి అందరూ పారిశుద్ధ్య కార్మికులకు బీమా సౌకర్యం కల్పించుట వారికి ఆరోగ్య పరీక్షలు తరచుగా నిర్వహించుట రక్షణ కవచాలు అందజేసి వాడుకునేలా చేయు నట్లు సూచించారు వారి జీవన అలవాట్లు పని పద్ధతులు ఆర్థిక సమస్యలు, వివిధ ప్రాంతాలలో వివిధ రకాలుగా పారిశుద్ధ కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు , అందుకున్న పథకాలు గురించి యునిసెఫ్ సమన్వయ కర్త కిషోర్ స్వామి శిక్షణలో బోధించారుతడి పొడి చెత్త నిర్వహణ ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు ప్రమాదకర చెత్త నిర్వాహన షెడ్ వినియోగం వర్మీ కంపోస్ట్ తయారు గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించే అంశాలపై స్వచ్ఛభారత్ సమయకర్త రమేష్ బోధించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ జిల్లా కన్సల్టెంట్ చిరంజీవి హరిణి ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# అలరించిన వసంత కవి సమ్మేళనం

**సూర్య, కోరుట్ల ప్రతినిధి**

భారతి సాహిత్య సమితి ఆధ్వర్యంలో కోరుట్ల సినారె కల భవనంలో శనివారం సాయంత్రం జరిగిన వసంత కవి సమ్మేళనం అలరించింది. స్వర్గీయ డాక్టర్ అందె వేంకటరాజం స్థాపించిన



భారతీ సాహిత్య సమితి గత 50 సంవత్సరాలుగా సాహిత్య సేవలు అందజేస్తూ గత ఏడాది స్వర్ణోత్సవాలు జరుపుకుందని ఈ సందర్భంగా సమితి ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ పేర్కొన్నారు. ప్రముఖ కవి పండితులు నేరెళ్ల రామకృష్ణశాస్త్రి కావ్యగానంతో ఈ వసంత కవి సమ్మేళనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల చేతిలో హతమైన వారికి, ఇటీవల అకాల మరణానికి గురైన సాహిత్య సమితి ఉపాధ్యక్షులు రాపెల్లి రాజగంగారాం గారికి మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి అందె రాజేంద్ర, సాంస్కృతిక కార్యదర్శి రాజోజు భూమేశ్వర్, అందె శివప్రసాద్, బ్రహ్మన్నగారి శంకర్ శర్మ, రుద్రమాణిక్యం, జమున్జ్యోతి గంగారాం, రాధాకృష్ణ, నరేందర్, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులతో పంటలకు సస్యరక్షణ

## - తారుపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రావేత్తలు కార్యక్రమం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సేంద్రీయ ఎరువులు రైతులు సాగు చేసే పంటల కు సస్య రక్షణగా పనిచే స్తాయని కాల్వ శ్రీరాం పూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, శాస్త్రవేత్తలు సిద్ధి శ్రీధర్, పోల్సాని మధుకర్ రావు లు అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామంలో కునారం ప్రాంతీయ వ్యవ సాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్‌తో అనుసంధానమై రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సాగు నీటి యాజ మాన్యం, పంట మార్పిడి మరియు చెట్లను పెంచడం హార్యవర ణాన్ని కాపాడడం మొదలగు అంశాల మీద అవగాహన కల్పించారు. వరి పంటలో నీటి తడులు పంట ఏ ఏ దశలలో ఇస్తే అధిక దిగుబడులు సాధించి నీటిని ఆదా చేయ వచ్చు అనే అంశం మీద రైతులకు వివరించారు. పంట మార్పిడి చేయడం వలన చేకూరే లాభా లను మరియు పర్యావరణాన్ని కాలుష్యం కాకుం డా చెట్లు పెంచడం ద్వారా పర్యావరణాన్ని ఏ విధం గా కాపాడవచ్చు అనే అంశాల మీద అవగాహన కల్పించారు. రైతులకు యూరియా, ఇతర ఎరువుల వాడకం, తెగుళ్ళు, పురుగు మందుల వాడకం, రశీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం మొదల గు అంశాల మీద అవగాహన కల్పించారు. సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడాలని లేని యెడల పురుగులు, తెగుళ్ళ ఉధృతి పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యంతో పాటుగా పెట్టుబడులు పెరిగిపోతా యని సూచించారు. విత్తన శుద్ధి చేసుకునే విధానాలు, విత్తన శుద్ధికి పంటల వారిగా వాడవలసిన మందులు వాటి మోతాదుల గురించి వివరించారు. రైతులు వరి మొక్కజొన్న పంటలనే కాకుండా పామాయిల్ పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. వివిధ పంటల యాజమాన్యం, ప్రభుత్వ పథకాలు, కేంద్ర ప్రభు త్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీలో గూర్చి వివరిస్తూ ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నందు నమోదు చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు పరిచే వ్యవసాయ పథకాలకు అందుకోవాలని వివరించారు. అనంతరం గ్రామంలో చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఏడి శ్రీనాథ్, ఏవో నాగార్జున, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయకులు సబ్బని రాజ్యమల్లు, చలిగంటి రామచంద్రం ,మాదాసి సతీష్, పొన్నమనేని దేవేందర్ రావు, మొగిలి సదానందం, మూడెత్తుల లింగయ్య, గోపాల కిషన్ రావు, ఎనగంటి రవి, ద్యాగేటి రామ చంద్రం, మల్లమ్మ, తాండ్ర సురేష్, సంపత్, సాయి కృష్ణ, రైతులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సివిల్ జిఎం సేవలు గణనీయం

**- జీఎం కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో సివిల్ జిఎం తిరుకోటి సూర్యనారాయణ సేవలు గణనీ యమని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. శనివారం జి.ఎం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ సివిల్ విభాగం జనరల్ మేనేజర్ తిరుకోటి సూర్యనారాయణ ను రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరి యా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ తిరుకోటి సూర్య నారాయణ సింగరేణి సంస్థలో సుమారు 36 సంవత్సరాలకు పైగా వివిధ ఏరియాలలోని గనులు, విభాగా లలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవ లు అందరికీ ఆదర్శమన్నారు. సివిల్ విభాగానికి సంబంధించి పలు సంస్క రణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమ ణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, సివిల్ ఏజిఎం పి.నాగేశ్వర రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్, విభాగాధిపతులు పి.రాజారెడ్డి, రాజేంద్ర కుమార్, జనార్దన రెడ్డి, పి.డి.సుధాకర్, చంద్రశేఖర్, రామారావు, రమేష్, గుర్రం శ్రీహరి, ఐలయ్య, రాజేశ్వరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హ్యాండ్సప్ పోలీస్ సార్లు...

**- పోలీస్ సార్లు శభాష్ అంటున్నా మండల నాయకులు, ప్రజలు**

**సూర్య, చందుర్తి**






కేసులను వెంటది వెంట దర్యాప్తు చేస్తూ కేసులను తగ్గించడంలో కృషిచేసి తెలంగాణ రాష్ట్రంలోని పది పోలీసుస్టేషన్ లలో చందుర్తి పోలీసుస్టేషన్ ను రెండవ స్థానంలో నిలిపి స్టేషన్ కు అవార్డు రావడం పట్ల మండల నాయ కులు హర్షం వ్యక్తం చేస్తూ హాడ్సప్ పోలీస్ సార్లు అంటూ చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకటేశ్వర్లు, చందుర్తి సబ్ ఇన్స్పెక్టర్‌లను వారు శంభోదిస్తు న్నారు. సి ఐ వెంకటేశ్వర్లు స్టేషన్ కు కోపంగా వచ్చిన పిర్యాదరుణ్ణి తన చిరునవ్వుతో శాంతింప చేసి ఇరువురి మధ్య సమన్వయాన్ని ఏర్పర్చి సమ స్యను పరిష్కారం చేయడంలో ఆయన దిట్ట అని నాయకులు అంటున్నారు. స్టేషన్కు వచ్చిన కేసులను సి ఐ వెంకటేశ్వర్లు సలహా సూచనల మేరకు ఎస్సై అంజయ్య ధర్మరాజుగా శాంతంతో క్లైంట్ల మధ్య కోపాన్ని తగ్గిస్తూ కేసులను పరిష్కరించడంలో ఎస్సై గొప్ప జ్ఞాని అని నాయకులు అంటు న్నారు. సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై అంజయ్య మండలంలోని ప్రతి గ్రామంలో పోలీస్ మీకోసం అవగాహన సదస్సులు నిర్వహిస్తూ నేరాల నియంత్రణలో భాగస్వాములు అవుతున్నారని మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మండలానికి శాంతి భద్రతల విషయంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఆ ఇరువురి పోలీస్ అధికారులనుశభాష్ పోలీస్ సార్లు అంటూ మండలానికి మరింత కాలం మరిన్ని సేవలు చేసి తెలంగాణ రాష్ట్రంలోనే చందుర్తి పోలీస్ స్టేషన్లో మొదటి స్థానంలో నిలపాలని చందుర్తి మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# అంగట్లో సెల్ ఫోన్లు మాయం

**- గొల్లపల్లి సంతలో దొంగల చేతి వాటం**

**- దొంగలను పట్టుకున్న పోలీసులు**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

సంతలో 4 ఫోన్లు దొంగతనం చేసి పట్టుబడిన దొంగలను ప్రజలు దేహశు ద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం గొల్లపల్లి గ్రామంలో సంత జరిగింది. ఈ సంతకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా వచ్చారు. అదే అదునుగా భావించి ఇద్దరు దొంగలు చేతి వాటం చూపించారు. ప్రజలు అంగడిలో వస్తువులు కూరగాయలు కొనే సమయంలో వారి దృష్టి మరలించి నలుగురి జేబులోనుండి ఫోన్లను కొట్టేసారు. వెయ్యిలా విలువ చేసే ఫోన్లు పోగొట్టుకొన్న బాధితులు అనుమాన స్పదంగా తిరుగుతున్న ఇద్దరినీ పట్టుకొని వారి వద్ద నున్న ఫోన్లను గమనించారు. సంతలోనీ ప్రజలు దొంగలను పట్టుకొని దేహశుద్ధి చేశారు. పోలీసులు దొంగలనుఅదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.



**- కూరగాయలు కొనేలోపే...**

సరుకులు కొని కూరగాయలు సంచిలో వేసుకుని జేబులో చూసుకునే సరికి సెల్‌ఫోన్ మాయమైంది. ఈ మధ్యనే 7 వేల రూపాయలకు సెల్ ఫోన్ కొనుగోలు చేశాను. సరుకులు కొంటున్న సమయంలో మాటు వేసి మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లారు.

**- షరీఫ్ సముద్రలింగాపూర్**

# సమ్మక్క జాతరకు వెళ్లే రహదారి పరిశీలన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ గ్రామంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు వెళ్లే రహదారిని శనివారం కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరిశీలించారు. గ్రామంలోని సమ్మక్క సారలమ్మ కమాన్ నుండి గద్దెల మీదుగా పోచంపల్లి వరకు వెళ్లే రహదారిని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారముతో డబుల్ సిసి రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. రహదారి నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి భక్తులకు రవాణా సౌకర్యం కల్పిస్తామని సారయ్య గౌడ్ తెలిపారు. ఈ మేరకు రహదారిని పరిశీలించి కొలతలు గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు పోనున్నట్లు తెలిపారు. స్థానిక నాయకులు, ప్రజల కోరిక మేరకు సమ్మక్క జాతరకు వచ్చే ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడం కోసమే రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గా జనవేన సదయ్య,మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ లు పోశాల సదానందం గౌడ్, మొగిలి సదానందం, మాదాసి సతీష్, చలిగంటి రామచంద్రం, మార్కెట్ డైరెక్టర్ రామచంద్రం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ జీఎంకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కార్పొరేట్ సివిల్ విభాగంలో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహించి ఈ నెల ఆఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న టి.సూర్యనారా యణ ని ఆర్జీ-2 జిఎం కార్యాలయం జీఎం ఛాంబర్ నందు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక పూల మొక్క అందజేశారు. సింగరేణిలో వివిధ హోదాల్లో పని చేసి అందరి మన్ననలను పొంది సంస్థకు సేవలు అందించి పదవి విరమణ పొందడం గొప్ప విషయమని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. వారి పదవీ విరమణ అనంతరం వారి యొక్క శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమములో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, అధికారుల సంఘం ప్రతినిధి పి.నరేష్, డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం ఐఈ మురళీకృష్ణ, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ జనార్ధన్, సిమ్ టార్స్ ఇంచార్జ్ విజయ్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఫారెస్ట్ అధికారి నవిన్, డివైపిఎం వంశీధర్, ఐటి ప్రోగ్రామర్ అశ్వనీ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌లో దాగి ఉన్న అసలు నిజాలు బహిర్గతం చేయాలి

**- సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆకుల వెంకన్న**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆపరేషన్ సింధూర్‌లో దాగివున్న నిజాలతో అన్ని కోణాలను బహిర్గతం చేయాలని, పహల్గాం హత్యలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆకుల వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 24 వరకు నిరసన ఆందోళన కార్యక్రమాలకు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. పహల్గాంలో పర్యటకులను అత్యం త దారుణంగా కాల్చి చంపడాన్ని సమాజమంతా విస్తృతంగా ఖండించిం దని, లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని జరిగిన ఈ ఉగ్రవాద దాడిని ఖండిస్తూనే భద్రత లోపాలతో సంఘటనకు సంబంధించిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని ప్రజాస్వామ్య ప్రజాభిప్రాయం డిమాండ్ గా ముందుకు వచ్చిందన్నారు. అందువల్ల పహల్గాం హత్యలపై సమగ్ర ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టి నిందితులను చట్టం ముందుకు తీసుకురా వాలని, ఆపరేషన్ సింధూర్‌లో దాగివున్న నిజ నిజాలను అన్ని కోణాలను బహిర్గతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పి.లక్ష్మీ, తారమ్మ, రాజమ్మ, పద్మ, రేణుక, స్రవంతి, శంకరమ్మ, తిరుమల, రజిత పాల్గొన్నారు.